విశాఖపట్నం

శుక్రవారం 28 ఆగస్టు 2026

For a pure tomorrow..

# జయ జయహే

epaper.jayajayahey.com సంపుటి: 9 సంచిక: 216 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool



## 29న సీఎం అరకు రాక

### సంజీవని లబ్దిదారులతో ముఖాముఖి

విశాఖపట్నం - జయజయహే)

రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 29వ తేది ఉదయం 10 గంటలకు అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీ మండలం గన్నెల గ్రామంలో చేరుకుంటారు. అక్కడ నుండి ఆర్కే నగర్ చేరుకొని సంజీవిని కార్యక్రమం లబ్దిదారులతో ముఖాముఖి మాట్లాడతారు. అనంతరం గన్నెల గ్రామంలో ప్రజా వేదికలో పాల్గొని స్టాల్స్ సందర్శిస్తారు. మధ్యాహ్నం 1-40 గంటలకు పార్టీ కేడర్ మీటింగ్ లో పాల్గొంటారు. అనంతరం వాయు మార్గం ద్వారా ఉండవల్లి వెళతారు.





## రైల్లో చెత్త వేస్తే జరిమానా

### రూ. 500 నుంచి రూ. 1000కి ఫైన్ పెంపు

### ట్రైన్, స్టేషన్లలో పరిశుభ్రత పెంపు లక్ష్యం

### భారతీయ రైల్వే కీలక నిర్ణయం

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

రైలు ప్రయాణికులకు ముఖ్యమైన అలర్ట్. రైల్వే స్టేషన్లు, ప్లాట్‌ఫారాలు, రైలు బోగీల్లో చెత్త వేస్తే ఇకపై భారీ జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. భారతీయ రైల్వే తాజాగా పరిశుభ్రత నిబంధనలను మరింత కఠినతరం చేసింది. చెత్త వేయడం, ఉమ్మివేయడం, రైల్వే ఆస్తులను పాడు చేయడం వంటి చర్యలకు విధించే గరిష్ఠ జరిమానాను రూ.500 నుంచి రూ.1,000కి పెంచింది. ఈ మార్పులు ఆగస్టు 24న జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అమల్లోకి వచ్చాయి. రైలు బోగీలు, రైల్వే స్టేషన్లలను పరిశుభ్రతను పెంచే లక్ష్యంతో భారత రైల్వే ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

**ఏయే పనులకు జరిమానా?**

రైల్వే ప్రాంగణాలు, ప్లాట్‌ఫారాలు లేదా రైలు బోగీల్లో నిర్ణయించిన ప్రదేశాలు కాకుండా ఇతర చోట్ల చెత్త వేయడం లేదా వదిలేయడం ..మిగతా 2లో

# 8 మంది ఆంధ్రులు గల్లంతు

### నేపాల్ వరదల్లో చిక్కుకున్న యాత్రికులు

### అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం

### ఆచూకీ కోసం సంప్రదింపులు





(అమరావతి - జయజయహే)

నేపాల్‌ను హఠాత్తుగా ముంచెత్తిన ఫ్లాష్ ఫ్లడ్స్ (ఆకస్మిక వరదలు) అక్కడ పర్యటిస్తున్న భారతీయ యాత్రికులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఈ ప్రాణాంతక వరదల ధాటికి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కనీసం ఎనిమిది మంది యాత్రికులు దారితెలియని పరిస్థితుల్లో చిక్కుకుపోయారని.... వారి ఆచూకీ దొరకడం లేదని నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయం ప్రాథమికంగా ధృవీకరించింది. రాయబార కార్యాలయం వెల్లడించిన జాబితా ప్రకారం.... టిబెట్ సరిహద్దుకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో చోప్పరపు రమేష్ బాబు (53), అన్నందేవర వెంకట్రామ్ (52), అన్నందేవర అనఘ (49)లు ఉన్నట్లు చివరిసారిగా సమాచారం అందింది. ఆ తర్వాత వారి నుంచి ఎలాంటి సంబంధాలు తెగిపోయాయి. మరో యాత్రికుడు బాల సుబ్రహ్మణ్యం కూడా గల్లంతయ్యాడు.... ఆయన ప్రస్తుతం ఎక్కడ ఉన్నారనేది తెలియడం లేదు. ఇక శశికుమార్ అట్లూరి, రాజ్యలక్ష్మి నిమ్మగడ్డలు చైనాలోని 'గిరోంగ్ ఇమ్మిగ్రేషన్ ఆఫీస్' వద్ద చివరిసారిగా కనిపించినట్లు అధికారులు గుర్తించారు. మరోవైపు భాస్కర్ శాస్త్రి సహా మరో ముగ్గురు సురక్షితంగానే ఉన్నప్పటికీ, వరదల కారణంగా బయటకు రాలేక అక్కడ చిక్కుకుపోయినట్లు తెలిసింది. ఆగస్టు 26 సాయంత్రం నాటికి అపర్ణ కాకాని అనే మహిళ సురక్షితంగా ఉన్నారని.... అధికారులు ఆమె పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని రాయబార కార్యాలయం తెలిపింది. నేపాల్‌లో ..మిగతా 2లో

# రూ.1,430 కోట్లతో అభివృద్ధి పనులు



### సీఆర్డీఏ బేటీలో కీలక అనుమతులు

(అమరావతి - జయజయహే)

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 65వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో వివిధ పరిపాలన అనుమతులకు ఆమోదం లభించింది. రూ.596 కోట్లతో లైబ్రరీ, కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి, మొత్తం రూ.1,430 కోట్లతో క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చినట్లు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఎల్‌పీఎస్ రోడ్లను సీసీకి బదులుగా బీటీ రోడ్లుగా నిర్మించేందుకు, 29 గ్రామాల లేఅవుట్ రోడ్లను బీటీగా అభివృద్ధి చేసేందుకు ఆమోదం లభించినట్లు వివరించారు. అమరావతి నుంచి మంగళగిరికి తాగునీరు అందించేందుకు అంగీకరించడంతో పాటు, డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌కు కూడా ఆమోదం లభించింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, ఐటీసీఎల్ గ్రీన్ ఎనర్జీ అభివృద్ధికి కూడా అనుమతులు ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు. 2026 జనవరి 6 లోపు రుణాలు తీసుకున్న రెండో దశ భూ సమీకరణ రైతులకు కూడా రుణమాఫీ వర్తింపజేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అంగీకరించినట్లు తెలిపారు.



## రంగంలోకి ఐటీ..!

### లిక్కర్ స్కామ్‌పై ఆదాయపన్ను శాఖ ఆరా

### ఈడీ, సీట్ అధికారులతో సమావేశం

### సొమ్ము తరలింపుపై సమాచారం సేకరణ

(హైదరాబాద్ - జయజయహే)

మద్యం కుంభకోణం కేసులో ఆదాయపు పన్నుశాఖ(ఐటీ) రంగంలోకి దిగింది. ఈ కుంభకోణంలో కొల్లగొట్టిన సొత్తు మూలాలపై ఐటీ ఆరా తీస్తోంది. మనీ ట్రయల్ వివరాల కోసం హైదరాబాద్‌లో సిట్, ఈడీ అధికారులతో ఐటీ అధికారులు సమావేశమయ్యారు. డొల్ల కంపెనీల ద్వారా భారీగా ..మిగతా 2లో

## నో మైనింగ్ జోన్‌గా పంచదార్ల

### మైనింగ్ ముప్పు నుంచి ఊరట

### జీఓ విడుదల చేసిన ప్రభుత్వం

### నివేదికల ఆధారంగా ప్రభుత్వం చర్యలు

### అక్రమ మైనింగ్ వైఎస్సార్ సీపీ పోరాటం

అమరావతి - జయజయహే)

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండల పరిధిలో ఉన్న చారిత్రాత్మక పుణ్యక్షేత్రం పంచదార్ల కొండలను నో మైనింగ్ జోన్‌గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. గురువారం గనుల, భూగర్భ శాస్త్ర శాఖ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ..మిగతా 2లో




## గిరిజన గురుకుల విద్యార్థుల ఆందోళన

### విశాఖ నుంచి పాడేరుకు తరలించిన అధికారులు

### మారికవలసలోనే కొనసాగించాలని విద్యార్థుల పట్టు

### సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కు వ్యతిరేకం కాదంటూ వివరణ

### విద్యార్థులతో అండగా ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, గిరిజన సంఘాలు




(పాడేరు - జయజయహే)

మారికవలస బాయ్స్ గిరిజన గురుకుల పాఠశాలను పూర్తిగా ఎత్తివేసి, ఆ ప్రాంగణంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబుతో కలిసి వారంతా నిరసన తెలియజేశారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని, అయితే ఇప్పటికే వందలాది మంది గిరిజన విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందిస్తున్న మారికవలస గురుకులాన్ని తొలగించి ఆ స్థానంలో కొత్త సంస్థ ఏర్పాటు చేయడం సరైన నిర్ణయం కాదని నినాదాలు చేశారు. ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు మాట్లాడుతూ ..మిగతా 2లో

## జన్‌ధన్ డిపాజిట్లు రూ.3.17లక్షల కోట్లు

### 59 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలను తెరిచిన ప్రజలు

### వివరాలను వెల్లడించిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ

2






# 8 మంది ఆంధ్రులు గల్లంతు

మొదటి పేజీ తరువాయి...



సంభవించిన వినాశకరమైన వరదల వల్ల మొత్తం 288 మంది భారతీయ పౌరులతో కమ్యూనికేషన్ పూర్తిగా తెగిపోయిందని భారత విదేశాంగ శాఖ అధికారికంగా ప్రకటించింది. కైలాస మానస సరోవర్ యాత్రకు వెళ్లిన దాదాపు 200 మంది భారతీయులు తమను సురక్షితంగా తరలించాలని (ఎవాక్యుయేషన్) ప్రభుత్వ సహాయాన్ని కోరారు. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఢిల్లీలో మీడియాకు వివరాలు వెల్లడిస్తూ.... ఈశా ఫౌండేషన్‌కు చెందిన పెద్ద సంఖ్యలో సభ్యులు కూడా హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఆచూకీ లేకుండా పోయారని తెలిపారు. అదే సమయంలో తమిళనాడుకు చెందిన 21 మందిని సురక్షితంగా రక్షించినట్లు చెప్పారు. చైనా సరిహద్దు వైపున కూడా కొంతమంది భారతీయులు చిక్కుకుపోయారని ఆయన వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా ధ్వంసమవ్వడం వల్ల బాధితులను సంప్రదించడం సవాలుగా మారిందని జైస్వాల్ తెలిపారు. విపత్తులో నలిగిపోతున్న నేపాల్‌కు భారత్ తక్షణ సహాయంగా నిత్యావసర సరుకులు, సహాయక సామగ్రితో కూడిన రెండు ప్రత్యేక విమానాలను పంపించిందని పేర్కొన్నారు.

**ఆచూకీ లభించని 288 మంది భారతీయుల వివరాలను విదేశాంగ శాఖ సమగ్రంగా వర్గీకరించింది. ఆ వివరాలు ఇవీ..**

త్రిశూలి-1 ప్రాజెక్ట్: త్రిశూలి-1 విద్యుత్ ప్రాజెక్టులో పనిచేస్తున్న 73 మంది భారతీయుల మొదటి బృందం. వారి క్షేమ సమాచారాల కోసం కాఠ్మండులోని మన రాయబార కార్యాలయం ప్రాజెక్టు హెడ్‌తో నిరంతరం మాట్లాడుతోంది.

తమిళనాడు బృందాలు : సాగ్రమాట్, ఫ్లై ఎవరెస్ట్ ట్రావెల్స్ ద్వారా మానససరోవర్ యాత్రకు వెళ్లిన తమిళనాడుకు చెందిన 37 మంది, 49 మంది ఉన్న రెండు వేర్వేరు బృందాలు.

పశ్చిమ బెంగాల్ బృందం : రసువా జిల్లాలోని తీమురే ప్రాంతంలో సాగ్రమాట్ ట్రావెల్స్ సాయంతో పర్యటిస్తున్న పశ్చిమ బెంగాల్‌కు చెందిన 32 మంది బాధితులు.

ఇతర రాష్ట్రాలు, కేరళ బృందాలు : వివిధ రాష్ట్రాలకు చెందిన 61 మంది భారతీయులతో కూడిన మరొక బృందం, అలాగే కేరళకు చెందిన 33 మంది సభ్యుల బృందం.

ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రతి ఒక్కరినీ సురక్షితంగా వెలికితీసి భారతదేశానికి రప్పించడానికి రాజకీయాధికారులు, నేపాల్ ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం శ్రమిస్తున్నాయని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.



# గిరిజన గురుకుల విద్యార్థుల ఆందోళన

మొదటి పేజీ తరువాయి...

మారికవలస గురుకులంలో సుమారు 480 మంది గిరిజన విద్యార్థులు చదువుతున్నారని, ఏజెన్సీ ప్రాంతాల నుంచి వచ్చిన ఆదివాసీ విద్యార్థులకు ఈ విద్యాసంస్థ ఒక ఆశాకిరణంగా నిలిచిందని తెలిపారు. గతంలో ఈ గురుకులంలో చదువుకున్న అనేక మంది విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, అధికారులు తదితర ఉన్నత స్థాయిలకు ఎదిగారని పేర్కొన్నారు.

"సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు మేం స్వాగతం పలుకుతున్నాం. కానీ అందుకోసం 480 మంది గిరిజన విద్యార్థులను ఇతర ప్రాంతాలకు తరలించడం మాత్రం అంగీకరించేది లేదు. ప్రభుత్వం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలనుకుంటే ప్రత్యేక భవనం నిర్మించాలి లేదా విశాఖపట్నంలో అందుబాటులో ఉన్న భవనాలు ఉపయోగించుకోవాలి. మారికవలస గురుకులాన్ని మాత్రం యథాతథంగా కొనసాగించాలి" అని ఆయన అన్నారు.

విద్యార్థులు, తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో వారి అభిప్రాయాలను తెలుసుకున్నామని, గురుకులాన్ని మూసివేయకుండా ఇక్కడే కొనసాగించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు ఏకాభిప్రాయంతో కోరారని ఎమ్మెల్సీ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదన సమర్పించినప్పటికీ, అనంతరం అర్ధరాత్రి సమయంలో తల్లిదండ్రులకు ఫోన్లు చేసి తమ పిల్లలను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఆప్షన్లు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చారని ఆయన ఆరోపించారు.

అంతేకాకుండా, పోలీసు బందోబస్తు మధ్య విద్యార్థుల గదుల్లోకి వెళ్లి వారి సామాన్లను సర్దించి, చిన్నారులను ఇతర పాఠశాలలకు తరలించేందుకు బస్సుల్లోకి బలవంతంగా ఎక్కించారని డా.కుంభా రవిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేసి ఇలాంటి చర్యలకు పాల్పడటం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. "ఈ చిన్నారులు ఏ తప్పు చేశారు? వారిని దోషుల్లా, దొంగల్లా ఎందుకు చూస్తున్నారు? వారి విద్యా హక్కును, తల్లిదండ్రుల అభిప్రాయాన్ని గౌరవించాలి. పోలీసు బలగాలను ఉపయోగించి విద్యార్థులను బలవంతంగా తరలించడం ఏమాత్రం సమర్థనీయం కాదు" అని ఎమ్మెల్సీ ప్రశ్నించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించినా, వారిని భయభ్రాంతులకు గురిచేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయించేందుకు చర్యలు చేపడతామని డా.కుంభా రవిబాబు హెచ్చరించారు. పాడేరు ఐటీడీఏ పీవో, పాఠశాల ప్రిన్సిపాల్‌తోపాటు సంబంధిత జిల్లా అధికారుల తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మారికవలస గురుకులం కేవలం ఒక పాఠశాల కాదని, ఏజెన్సీ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసే విద్యాలయమని ఆయన పేర్కొన్నారు. అత్యుత్తమ అకడమిక్ వాతావరణం ఉన్న ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్వీర్యం చేయడానికి వీల్లేదన్నారు. "మారికవలస గిరిజన గురుకులం ఇక్కడే కొనసాగాలి. గిరిజన విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకూడదు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయండి.. కానీ మారికవలస గురుకులాన్ని తొలగించి కాదు. ప్రత్యామ్నాయ భవనం ఏర్పాటు చేసి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభించాలి" అని ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను గౌరవించి, మారికవలస గురుకులాన్ని యథాతథంగా కొనసాగించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.





## నో మైనింగ్ జోన్‌గా
# పంచదార్ల

మొదటి పేజీ తరువాయి...

నిర్ణయంతో పంచదార్ల కొండల పరిధిలో గతంలో మంజూరు చేసిన 2,153 హెక్టార్ల విస్తీర్ణంలోని గ్రావెల్ క్వారీ లీజును తక్షణమే రద్దు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. గనుల తవ్వకాల వల్ల పంచదార్ల ప్రాంత పర్యావరణ సమతుల్యత దెబ్బ తినడమే కాకుండా, శతాబ్దాల నాటి పురాతన దేవాలయం, స్థానిక సహజ జల వనరులు, పురావస్తు ప్రాధాన్యత కలిగిన కట్టడాలకు తీవ్రమైన ముప్పు పొంచి ఉందని పర్యావరణ ప్రేమికులు, స్థానికులు చేసిన ఫిర్యాదులతో ఈ నిర్ణయం తీసుకున్నారు. పలు ప్రభుత్వం శాఖల తనిఖీల రిపోర్ట్, ఆరో జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వం ఈ రద్దు నిర్ణయం తీసుకుంది. పంచదార్ల కొండల పరిధిలో మైనింగ్ కార్యకలాపాలకు గతంలో విజయ్ కుమార్ నాయుడు దాసమన్ని అనే వ్యక్తికి 2153 హెక్టార్ల విస్తీర్ణంలో గ్రావెల్ క్వారీ లీజును ప్రభుత్వం మంజూరు చేసింది. ఇది మే 14, 2036వరకు అమల్లో ఉండాలి. ఈ లీజుపై వచ్చిన విమర్శలు, వివిధ వర్గాల ఫిర్యాదు, ప్రభుత్వ వర్గాల నివేదికలను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం లీజును రద్దు చేసింది. రాంబిల్లి మండలంలోని పంచదార్ల కేవలం సాధారణ కొండల ప్రాంతం కాదు. అది శతాబ్దాల నాటి ఘనమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రం. ఇక్కడ వెలిసిన పురాతన ఆలయాలు, చారిత్రక శిల్పకళా సంపద ఆంధ్రప్రదేశ్ సంస్కృతికి నిదర్శనాలు. పంచదార్ల కొండల నుంచి వచ్చే సహజ సిద్ధమైన ప్రవాహాలు, నీటి ఊటలు ఇక్కడి ఆధ్యాత్మిక ప్రాధాన్యతను మరింత పెంచాయి. ఇక్కడ జరిగే మైనింగ్, పేలుళ్ల కారణంగా దేవాలయానికి ప్రమాదంగా మారిందని ఫిర్యాదులు వచ్చాయి. ఇది చారిత్రక వారసత్వ సంపదకు ముప్పుగా మారింది. అందుకే రిపోర్ట్స్ ఆధారంగా ఈ ప్రాంతాన్ని నో మైనింగ్ జోన్‌గా ప్రభుత్వం ప్రకటించింది. అన్నింటి కంటే ముఖ్యంగా పంచదార్ల కొండలు స్థానిక పరిసర ప్రాంతాలకు ప్రధాన భూగర్భ జల వనరుగా పనిచేస్తాయి. మైనింగ్ కారణంగా సహజ జల నిల్వ సామర్థ్యం దెబ్బతింది. ఇది భవిష్యత్‌లో మరింత నీటి ఎద్దడికి కారణం అవుతుందని గ్రహించిన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పంచదార్ల కొండల్లో మైనింగ్ రాజకీయంగా కూడా దుమారం రేపింది. అక్కడ వైసీపీ ఆందోళన చేపట్టింది. అక్రమ మైనింగ్‌తో ప్రభుత్వం పెద్దలు దోచుకుంటున్నారని మండిపడ్డారు. రాజకీయ పోరాటం కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రభావితం చేసింది.



## అలరించిన 'స్వర రాగ మంజరి'
# సినీ సంగీత విభావరి

**విశాఖపట్నం:(జయ జయహే)**

'స్వర రాగ మంజరి' బ్యానర్ పై ఆ సంస్థ అధినేత యండ కుర్తి అప్పలరాజు ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం శ్రోతలను విశేషంగా అలరించింది. నూతనంగా ప్రారంభించిన ఈ 'స్వర రాగ మంజరి' బ్యానర్‌ను విశాఖ కళాకారుల సంఘం అధ్యక్షుడు, ముఖ్య ప్రముఖుల సమక్షంలో వైభవంగా ఆవిష్కరించారు. ఏ దివిలో విరిసిన పారిజాతమో శీర్షికన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మధుర గాయని నీలు వ్యాఖ్యతగా వ్యవహరించచారు. ఈ సంగీత విభావరిలో గాయనీ గాయకులు ఆలపించిన పలు రసవత్తర సినీ గీతాలు ప్రేక్షకులను మైమరిపించా యి. సొగసు చూడ ఇంత హాయిలో...ఔరా అమ్మక చెల్లా...కన్నెపిల్లవని కన్నులున్నవని...నాటు కొట్టుడు.. వీర కొట్టుడు.., ఓ బంగరు రంగుల చిలక..ముత్యాలు వస్తావా వంటి అనేక గీతాలను యదుకుర్తి అప్పలరాజుతో పాటు కోటి మాస్టర్, ఎన్.పీ. రాజు, రవిశంకర్, ఎం . కుమార్, పి. శంకరరావు, డి. శ్రీనివాసరావు, బంగార్రాజు, ఎల్. బాలకృష్ణ, నీలు, స్వర్ణ, రంజిత, సుజాత, సుమలత, షాను, పావని, సత్యశ్రీ, మాధురి తదితర కళాకారులు తమ మధురమైన గాత్రంతో పాటలను ఆలపించి ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు. ఈ సందర్భంగా 'స్వర రాగ మంజరి' అధినేత అప్పలరాజు మాట్లాడుతూ... సినీ సంగీతంపై ఉన్న మక్కువతోనే ఈ కొత్త బ్యానర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా కళాకారులను ప్రోత్సహిస్తూ మరిన్ని మంచి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.



# రైల్లో చెత్త వేస్తే జరిమానా

మొదటి పేజీ తరువాయి...

నిషేధించబడింది. అలాగే అనుమతి లేకుండా రైలు బోగీలపై పోస్టర్లు అంటించడం, రాయడం, గీయడం లేదా రైల్వే ఆస్తులను దెబ్బతీయడం కూడా నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తారు.

రైల్వే ప్రాంగణాల్లో అనుమతించిన సదుపాయాలు లేకుండా వంట చేయడం, స్నానం చేయడం, ఉమ్మివేయడం, మూత్ర విసర్జన, మల విసర్జన, జంతువులు లేదా పక్షులకు ఆహారం పెట్టడం, వాహనాలు, పాత్రలు, దుస్తులు కడగడం, వస్తువులను నిల్వ చేయడం వంటి కార్యకలాపాలపైనా నిబంధనలు ఉన్నాయి. రైల్వే స్టేషన్లలో పనిచేసే అధికారిక విక్రేతలు, హాకర్లు కూడా చెత్త వేయడానికి డస్ట్‌బిన్లు లేదా వ్యర్థాల కంటైనర్లను ఏర్పాటు చేసి, చెత్తను సక్రమంగా పారవేయాల్సి ఉంటుంది. రైల్వే విధించిన రూ.1,000 జరిమానాను చెల్లించకపోతే సంబంధిత వ్యక్తిని న్యాయస్థానం ముందు హాజరుపరిచే అవకాశముంది. న్యాయస్థానం రూ.2,000 వరకు అదనపు జరిమానా విధించే అవకాశం ఉంది.

**జరిమానా వసూలు అధికారం ఎవరెవరికి..?**

నిబంధనలు ఉల్లంఘించిన వారి నుంచి జరిమానా వసూలు చేసే అధికారం కొంతమంది రైల్వే అధికారులకు ఉంది. స్టేషన్ మాస్టర్లు, స్టేషన్ మేనేజర్లు, కమర్షియల్ విభాగానికి చెందిన టికెట్ కలెక్టర్లు, ఆపరేటింగ్ విభాగంలోని సమాన స్థాయి అధికారులు, రైల్వే పరిపాలన అనుమతించిన ఇతర అధికారులు జరిమానా వసూలు చేయడానికి అధికారం కలిగి ఉంటారు. ప్రయాణికులు రైల్వే ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచేందుకు నిబంధనలు పాటించాలని రైల్వే శాఖ సూచిస్తోంది.

# రంగంలోకి ఐటీ..!

మొదటి పేజీ తరువాయి...

నగదు మళ్లించినట్లు దర్యాప్తులో వెల్లడైన విషయం తెలిసిందే. దుబాయ్ సహా పలు దేశాలకు సొమ్మును తరలించినట్లుగా విచారణలో గుర్తించారు. ఈ క్రమంలో ఏ ఏ కంపెనీల ద్వారా సొత్తు మళ్లించారనే దానిపై ఐటీ ఆరా తీస్తోంది. నిధులు ఎక్కడికి చేరాయనే అంశంపైనా ఐటీ వివరాలను సేకరించనుంది. విదేశాలకు, బినామీ సంస్థలకు సొమ్మును ఎలా తరలించారనే దానిపై దృష్టిసారించింది. నిందితులు, డొల్ల కంపెనీలు, బ్యాంకు ఖాతాల వివరాలను ఆదాయపు పన్నుశాఖ అధికారులు తీసుకున్నారు. ఏపీ మద్యం కుంభకోణంలో ప్రమేయం ఉన్న ఇతర వ్యక్తుల వివరాలను సేకరించనున్నారు. సిట్, ఈడీ నుంచి సేకరించిన సమాచారంపై తదుపరి చర్యలకు ఐటీ సిద్ధమైనట్లు తెలుస్తోంది.

# జన్‌ధన్ డిపాజిట్లు రూ.3.17లక్షల కోట్లు

**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

దేశవ్యాప్తంగా జన్‌ధన్ ఖాతాల్లో మొత్తం డిపాజిట్లు రూ.3.17లక్షల కోట్లకు చేరాయి. 59 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలను ప్రజలు తెరిచారు. ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ వివరాలను వెల్లడించింది. ఇది బ్యాంకింగ్, ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి నిదర్శనం అని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరీ పేర్కొన్నారు. మొత్తం ఖాతాల్లో 78 శాతం గ్రామీణ, నగర ప్రాంతాల్లో ఉండగా.. అందులో 56 శాతం ఖాతాలు మహిళల పేరిటే ఉండటం విశేషం. ఖాతాదారులకు ఇప్పటివరకూ 41.29 కోట్లకు పైగా రూపే డెబిట్ కార్డులు జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఖాతాల ద్వారా ఉచిత ప్రమాదబీమా, పెన్షన్ సదుపాయం కల్పిస్తున్నారు. కనీస మొత్తం లేకుండానే రూ.10 వేల వరకు ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యం, ముద్రా రుణాలు అందిస్తున్నారు. జన్ ధన్-ఆధార్- మొబైల్ అనుసంధానం ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే జమ అవుతున్నాయి. 2014 ఆగస్టు 28న ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుపేద భారతీయులకు సైతం బ్యాంకు ఖాతా సౌకర్యం కల్పించడానికి ప్రధానమంత్రి జన్‌ధన్ పథకాన్ని ప్రారంభించారు. దేశంలో ప్రతి కుటుంబానికి ఒక్క బ్యాంకు ఖాతా అయినా ఉండేటట్లు చూడడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. ఈ ఖాతాల వల్ల ప్రజలు భద్రంగా డబ్బు పొదుపు చేసుకోవడం, బ్యాంకు రుణాలు పొందడం సులువు అవుతుంది. జన్‌ధన్ ఖాతాలను కనీస నిల్వ లేకుండానే నిర్వహించుకోవచ్చు.. కానీ చెక్కు సౌకర్యం కావాలంటే మాత్రం ఖాతాలో కనీస బ్యాలన్స్ తప్పనిసరి నిబంధన విధించారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్న చిరంజీవి సోదరి మాధవి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 27, జయ జయహే**

శ్రీకాళహస్తి ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి సోదరి మాధవి గురువారం శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానాన్ని సందర్శించి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న మాధవికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని, శ్రీ జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.



# 'క్రైమ్స్ అండ్ డ్రగ్స్ రాజధాని'గా విశాఖ

- మార్చిన ఘనత చంద్రబాబు కూటమి సర్కార్
- అమరావతి కోసం విశాఖను సర్వనాశనం చేస్తున్నారు..
- గిరిజన విద్యార్థులపై అర్ధరాత్రి దౌర్జన్య కాండ సిగ్గుచేటు
- వెన్నుపోటు పార్టీ కూటమి పాలనపై కేకే రాజు ఆగ్రహం.

**విశాఖపట్నం, ఆగస్టు 27, జయ జయహే :**



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విశాఖపట్నం నగరాన్ని, ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విశాఖలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెన్నుపోటు పార్టీ కూటమి పాలనలో విశాఖ అభివృద్ధి పేపర్లకే పరిమితమైందని, అమరావతి అభివృద్ధి కోసమే విశాఖను వెనక్కి నెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్ధరాత్రి వేళ మారికవలస గురుకుల పాఠశాల నుంచి 480 మంది గిరిజన విద్యార్థులను అత్యంత దౌర్జన్యంగా ఖాళీ చేయించడం రాక్షస పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. గత రెండేళ్ల కూటమి పాలనలో గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యం, భూదోపిడీలకు విశాఖ కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిందని, తీవ్రమైన వాయు కాలుష్యం, తాగునీటి ఎద్దడితో నగర ప్రజలు అల్లాడుతున్నా ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని కేకే రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అమరావతిపై ప్రేమతో విశాఖపై కక్ష..!**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖను పరిపాలనా రాజధానిగా, గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తే చంద్రబాబు సీఎం అయ్యాక విశాఖను డ్రగ్స్, గంజాయి, భూ మాఫియా, కల్తీ మద్యానికి రాజధానిగా మార్చేశారని కేకే రాజు మండిపడ్డారు. అవినీతిమయమైన అమరావతి కుంటుపడుతుందనే దురుద్దేశంతోనే విశాఖను దెబ్బతీస్తున్నారన్నారు. పెట్టుబడులు, పరిశ్రమల పేరుతో ఇక్కడి వేలాది కోట్ల రూపాయల విలువైన భూములను కార్పొరేట్ శక్తులకు పప్పుబెల్లాల్లా దోచిపెడుతున్నారని పేర్కొన్నారు.

**మారికవలసలో అర్ధరాత్రి గిరిజన విద్యార్థులపై దౌర్జన్యం..!**

నిన్న రాత్రి 10 గంటల సమయంలో మారికవలస గురుకుల పాఠశాలలో నిద్రిస్తున్న విద్యార్థులపై అధికారులు విరుచుకుపడి బెదిరింపులకు దిగారని, 'మా కాళ్లు పట్టుకుని ఏడ్చినా వదిలేది లేదు, వెంటనే బ్యాగులు సర్దుకోండి' అంటూ 480 మంది గిరిజన విద్యార్థులను బలవంతంగా ఖాళీ చేయించారని కేకే రాజు ఆవేదన వ్యక్తం చేశారు. . అర్ధరాత్రి వేళ కొండకోనల్లో ఉండే తల్లిదండ్రులకు ఫోన్లు చేసి భయభ్రాంతులకు గురిచేశారని, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలనుకుంటే కొత్త ప్రాంగణం నిర్మించాలి గానీ, పసిపిల్లలను ఇలా అర్ధరాత్రి రోడ్డున పడేస్తారా అని ప్రశ్నించారు. అసలు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక బ్రిటిష్ పాలనలో ఉన్నామా? దీనిపై విద్యాశాఖ మంత్రి వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖలో వీధివీధికీ గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యం ఏరులై పారుతున్నాయని, సంపద సృష్టిస్తానన్న చంద్రబాబు.. ఈ గంజాయి, బెల్ట్ షాపుల ద్వారానే ఆదాయం సమకూర్చుకుంటున్నారని విమర్శించారు. నగర శివార్లలోని రిసార్టులలో టీడీపీ నేతలు రేవ్ పార్టీలు చేసుకుంటూ, అమ్మాయిల కోసం కత్తులతో పొడుచుకునే స్థాయికి దిగజారారని, కంచరపాలెంలో గంజాయి మత్తులో వ్యాపారులు ఒక వ్యక్తిని కొట్టి చంపినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అగనంపూడిలో అనుమానాస్పద స్థితిలో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఇప్పటివరకు న్యాయం చేసే చేతులు రాలేదన్నారు. విశాఖలో గంజాయి, డ్రగ్స్ సులభంగా దొరుకుతున్నాయి కానీ, తాగడానికి గుక్కెడు మంచి నీరు దొరకని దౌర్భాగ్య స్థితి నెలకొందని, గత కొన్ని దశాబ్దాల్లో ఎన్నడూ లేని విధంగా నగరంలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడిందని, నగర పరిధిలోని కూటమి ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజల గోడును గాలికొదిలేశారని ఆరోపించారు.

**ఉత్తరాంధ్రను కాపాడుకోవడానికి పోరాటాలే శరణ్యం...!**

విద్యాశాఖ మంత్రి లోకేష్ తన శాఖ సమస్యలను వదిలేసి అన్ని విషయాలపైనా మాట్లాడుతున్నారని... రాష్ట్రంలో పాఠశాలలు, వసతి గృహాలను మూసివేస్తూ ఉన్నత విద్యా వ్యవస్థను అట్టడుగు స్థాయికి తీసుకెళ్లారని కేకే రాజు తీవ్రంగా ఆక్షేపించారు. ప్రజా సమస్యలపై పోరాడే వారిపై అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఉత్తరాంధ్ర ప్రాంత ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రజలంతా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అదే సందర్భంలో చంద్రబాబు నేతృత్వంలోని వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉత్తరాంధ్ర ప్రజల పక్షాన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని కేకే రాజు స్పష్టం చేశారు.



## వరదల్లో చిక్కుకున్న భీమిలి టీడీపీ నాయకులు

### ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే గంటా

**విశాఖపట్నం, ఆగస్టు 27, జయ జయహే :**

నేపాల్ వరదల్లో చిక్కుకున్న భీమిలి టీడీపీ నాయకులతో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ఫోన్ లో మాట్లాడారు. వారి క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. భీమిలి జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, ఆయన సోదరుడు గాడు వెంకట నారాయణ, గాడు తాతినాయుడు తదితరులు మొత్తం 8 మంది ఈనెల 21 న విశాఖ నుంచి బయలుదేరి 22 న ఖాట్మండు చేరుకున్నారు. మానస సరోవర్ కు ఎక్కువ మంది సందర్శకులు రావడం వల్ల చైనా నుంచి వీసా జారీ ఆలస్యమైందని వివరించారు. తమకన్నా ముందు వెళ్లిన పశ్చిమ బెంగాల్ కు చెందిన టూరిస్ట్ బస్సులు రెండు గల్లంతయ్యాయని, అదృష్టవశాత్తు తాము తప్పించుకోగలిగామని బాధితులు గంటాకు వివరించారు. ఆ రోజు తెల్లవారు జామున 4.30 గంటల విమానానికి టికెట్లు దొరక్క ఆ తర్వాత విమానంలో వెళ్లామని, చైనా ఎంబసీకి 80 కిలో మీటర్ల దూరంలో ఆకస్మిక వరద ముట్టడించిందని చెప్పారు. స్థానికుల హెచ్చరికలతో తాము ప్రయాణిస్తున్న బస్సును డ్రైవర్ యూ టర్న్ తీసుకుని వేగంగా కొండపైకి తీసుకువెళ్లడం వల్ల బతికి బయటపడ్డామన్నారు. బాధితులకు కావాల్సిన సహాయ సహకారాలను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని గంటా వారితో చెప్పారు. ఏ సాయం కావాలన్నా వెంటనే తెలియజేయాలని సూచించారు. కాగా గాడు వెంకటప్పడు కుటుంబం శుక్రవారం రాత్రి విశాఖకు చేరుకోనుంది



## మత్తులో వాహనం నడిపితే జైలుకే.. డ్రైవర్‌కు 10 రోజుల శిక్ష

**నాయుడుపేట,ఆగస్టు 27, జయ జయహే**

నాయుడుపేట మద్యం సేవించి కంటైనర్ లారీని అతివేగంగా, నిర్లక్ష్యంగా, ప్రమాదకరంగా నడిపిన డ్రైవర్‌కు నాయుడుపేట జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు 10 రోజుల జైలు శిక్షతో పాటు రూ.12,500 జరిమానా విధించినట్లు నాయుడుపేట సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు.గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో సీఐ వివరాలు వెల్లడించారు. ఈ నెల 27వ తేదీ అర్ధరాత్రి సుమారు 1.30 గంటల సమయంలో చెన్నై నుంచి నెల్లూరు వైపు జాతీయ రహదారిపై కంటైనర్ లారీ (టిఎన్-88- జె 2370)ను డ్రైవర్ తియగరాజన్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతున్నట్లు డయల్-112 ద్వారా పోలీసులకు సమాచారం అందింది.సమాచారం అందుకున్న వెంటనే నాయుడుపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం. శివశంకర్ రావు, బీట్ సిబ్బందితో కలిసి మల్లాం జంక్షన్ సమీపానికి చేరుకుని లారీని అడ్డుకుని తనిఖీ చేశారు. డ్రైవర్‌కు బ్రీత్ అనలైజర్ పరీక్ష నిర్వహించగా మద్యం సేవించినట్లు నిర్ధారణ అయింది. దీంతో నిందితుడిపై నాయుడుపేట పోలీస్ స్టేషన్‌లో మోటార్ వెహికల్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు పూర్తి చేసిన అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన నాయుడుపేట జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కుమారి పి. మీనాక్షి సుందరి నిందితుడికి 10 రోజుల జైలు శిక్షతో పాటు రూ.12,500 జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా వాహనదారులు తమ ప్రాణాలతో పాటు రహదారిపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెడుతున్నారని సీఐ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మద్యం మత్తులో, అతివేగంగా, నిర్లక్ష్యంగా లేదా ప్రమాదకరంగా వాహనాలు నడిపే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు కోర్టు ద్వారా శిక్షలు పడేలా చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనం నడపాలని సూచించారు.




## జగన్ నోరు తెరిస్తే...అబద్ధం..!

### ఆయన మాటలు నమ్మొద్దు

### రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు

**విశాఖపట్నం, ఆగస్టు 27, జయ జయహే**

గొడ్డల పార్టీ నేత జగన్ చెప్పేవన్నీ పచ్చి ఆబద్దాలేనని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో పనికిమాలిన రాజకీయ పార్టీ ఉంది...ఆ రాజకీయ పార్టీ గొడ్డలి పార్టీ....వాళ్ళు చెప్పిన ప్రతి మాట అబద్ధం...ఏమరుపాటు జరిగి 2019 నాటి ఫలితాలు మరల వస్తే చంద్రబాబు కు ,టీడీపీ కి నష్టం కాదు.. .రాష్ట్రానికి పెద్ద నష్టం జరుగుతుందన్నారు. జగన్ ప్రెస్ మీట్లు పెట్టి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, కూటమి పై బురద జల్లడం జగన్ కు అలవాటై పోయిందన్నారు. ప్రకృతి విపత్తు కంటే అతి పెద్ద విపత్తు గొడ్డలి పార్టీ అని, జగన్ తన ఐదు సంవత్సరాలు పాలను గుర్తుపెట్టుకోకుండా మాట్లాడడం బాధగా ఉందని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులు ఐదు, ఆరు సంవత్సరాలకు ఒకసారి వస్తుంటాయని, వర్షభావ పరిస్థితులను ఎద్దురుకోవడానికి రిజర్వాయర్లు నిర్మిస్తారని, గతంలో చంద్రబాబు 64 వేల కోట్లు రూపాయిలు ఒక్క ఇరిగేషన్ పైనే ఖర్చుపెట్టారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులను గాడిలో పెట్టామని, రెండు సంవత్సరాలలో కొన్ని ప్రాజెక్టులు పూర్తి అవతాయన్న తరుణంలో జగన్ అధికారంలోకి వచ్చి ఆయన ఇచ్చిన ఒక్క జీవోతో ప్రాజెక్టులన్నీ ఆగిపోయాయాన్నారు. జగన్ రాయలసీమ కు చేసిన ద్రోహం స్వతంత్ర భారత దేశంలో జరగలేదని, ఈ రెండున్నర సంవత్సరాలలో 13,500 కోట్లు ఖర్చు చేసి రాయలసీమ లో అన్ని ప్రాజెక్టులను గాడిలో పెట్టామన్నారు. జగన్ ఇరిగేషన్ ప్రాజెక్టులను నాసినం చేసి ఎల్ నినో కోసం మాట్లాడుతున్నారని, జగన్ పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేసి ఉంటే ఎల్‌నినో లు ఎన్ని వచ్చినా రైతులకు ఇబ్బంది ఉండేది కాదన్నారు. ఆయన పోలవరం ను గోదావరిలో కలిపేశారని, గోదావరి పుష్కరాలు ముందు పోలవరం ప్రారంభించుకోబోతున్నామని చెప్పారు. త్వరలోనే సీఎం చంద్రబాబు వెలుగొండ ప్రోజెక్టు ను ప్రారంభిస్తున్నారు. అలాగే వచ్చే నెల మూడవ తేదీన ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకువస్తున్నారని వివరించారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతం రాజు సుధాకర్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ, రాష్ట్ర పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోరాడ రాజబాబు తదితరులు పాల్గొన్నారు,




## బొబ్బిలి, పార్వతీపురం రైల్వే స్టేషన్లలో డీఆరఎం సమగ్ర తనిఖీ

**విశాఖపట్నం, ఆగస్టు 27, జయ జయహే**

దక్షిణ కోస్తా రైల్వే విశాఖపట్నం డివిజన్ డీఆరఎం లలిత్ బోహ్రా గురువారం బొబ్బిలి, పార్వతీపురం రైల్వే స్టేషన్లను అన్ని శాఖల బ్రాంచ్ అధికారులతో కలిసి సమగ్రంగా తనిఖీ చేశారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ ద్వారా చేపడుతున్న స్టేషన్ అభివృద్ధి పనుల పురోగతిని ఈ సందర్భంగా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా స్టేషన్లలో కొనసాగుతున్న వివిధ మౌలిక వసతుల అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవం కల్పించే విధంగా పనులు నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికుల సౌకర్యాలు, స్టేషన్ పరిసరాల అభివృద్ధి, రాకపోకల సౌలభ్యం, పరిశుభ్రత, భద్రత తదితర అంశాలను కూడా డీఆరఎం సమీక్షించారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని, పనుల అమలులో నాణ్యత, భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ ద్వారా బొబ్బిలి, పార్వతీపురం స్టేషన్లను ఆధునిక, ప్రయాణికుల సౌకర్యాలకు అనుగుణమైన రైల్వే స్టేషన్లుగా అభివృద్ధి చేయడంలో దక్షిణ కోస్తా రైల్వే, విశాఖ డివిజన్ కట్టుబడి ఉందన్నారు. మెరుగైన మౌలిక వసతులు, అధునాతన ప్రయాణికుల సౌకర్యాలు, సులభమైన మెరుగైన ప్రయాణ అనుభవాన్ని అందించడమే ఈ అభివృద్ధి కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.




## డిగ్రీ కళాశాల మైదానంలో క్రీడ పోటీలను ప్రారంభించిన ప్రిన్సిపాల్ కేశవరావు

**అరకులోయ: ఆగస్టు 27 జయ జయహే.**

ఈనెల 29 న స్పోర్ట్స్ డే ను పురస్కరించుకొని అరకు వేలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో క్రీడా పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ కేశవరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. నేషనల్ స్పోర్ట్స్ డే పురస్కరించుకొని వివిధ క్రీడాలు కళాశాల మైదానంలో నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు వాలీబాల్, కబాడీ వంటి క్రీడలు ఆడారు. ఈ కార్యక్రమం పిడి అప్పారావు. స్పోర్ట్స్ ఇంచార్జి వై విజయలక్ష్మి. వైస్ ప్రిన్సిపాల్ కె నిర్మల. ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు. ఏం అనిత కుమారి. బి లచ్చన్న. అధ్యాపకులు ఎస్ రాజు. వి కామేశ్వరరావు. ఎస్ సోంబాబు. సిహెచ్ వన్య ఫాల్. ఎస్ దొన్ను. కే అంబిక. ఎస్ సురేష్. వి వసంత. అధ్యాపక బృందం తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ఈనెల స్పోర్ట్స్ డే ఆగస్టు 29న బహుమతులు అందజేయబడును.

# సోదర భావానికి ప్రతీక...రక్షా బంధన్ వేడుక

## బ్రహ్మకుమారీల రక్షాబంధన్ వేడుకల్లో సీపీ శంకబ్రత బాగ్చీ

**విశాఖపట్నం, ఆగస్టు 27, జయ జయహే**





ఆధ్యాత్మిక భక్తి భావానికి.. సేవా సంకల్పాలకు వారిధిగా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు నిలుస్తాయని పలువురు ప్రముఖులు కొనియాడారు. ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు గురువారం డాబా గార్డెన్స్ ప్రెస్‌క్లబ్‌లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బాగ్చీ హాజరై మాట్లాడుతూ రక్షాబంధన్ పర్వదినం సోదర భావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని, తమ పరిధిలో ఇతరులకు సహాయ సహకారాలు అందించాలని సీపీ సూచించారు. ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకుంటూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ఉన్నతమైన ఆలోచనలతో మంచి జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, సమాజ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. గత కొన్నేళ్లుగా బ్రహ్మకుమారీస్ నిర్వహిస్తున్న రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. గౌరవ అతిథులుగా విచ్చేసిన విఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు, ప్రముఖ సినీ నటుడు ప్రసన్నకుమార్, కల్నల్ భద్రయ్య, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తదితరులంతా పాల్గొని మాట్లాడుతూ పవిత్రమైన రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొనడం శుభపరిణామము గా భావిస్తున్నామన్నారు..పురాణ ఇతిహాసాల ప్రకారం సోదరీమణులు తమ సోదరులకు రక్ష కట్టి వారి ఆయురారోగ్యాలు వృద్ధి చెందాలని ప్రార్థించడం ఈ పండుగ ప్రత్యేకత అన్నారు. దేశ, విదేశాల్లో ఉన్న సోదరులకు సైతం రక్షాబంధన్ ఆశీస్సులు అందించడం భారతీయ సంప్రదాయంలో విశిష్టమైన అంశమన్నారు. ప్రముఖ సినీ నటుడు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ త్వరలో 'మిస్ పోలీస' పేరుతో సినిమా నిర్మించనున్నట్లు తెలిపారు. సమాజానికి పోలీసులు అందిస్తున్న సేవలను ఈ చిత్రంలో ఉన్నది ఉన్నట్లుగా ప్రజలకు తెలియజేసే ప్రయత్నం చేస్తామని చెప్పారు. కార్యక్రమ నిర్వాహకురాలు బీకే రామేశ్వరి మాట్లాడుతూ ప్రతి ఏడాది రక్షాబంధన్ పర్వదినాన్ని జర్నలిస్టుల మధ్య నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా వందలాది మంది జర్నలిస్టులకు రక్ష కట్టి భగవంతుడి ఆశీస్సులు అందిస్తున్నామన్నారు. తాము కడుతున్నది సాధారణ రక్ష కాదని, పరమశివుడు తమ ద్వారా కట్టిస్తున్న పవిత్ర రక్షాబంధనమని పేర్కొన్నారు. అంతర్జాతీయ కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజు పట్నాయక్, డాక్టర్ జోషి తదితరులు బ్రహ్మకుమారీస్ సంస్థ అందిస్తున్న ఆధ్యాత్మిక, సామాజిక సేవలను అభినందించారు.

## యువత భవిష్యత్తుతో ప్రయోగాలు ఎన్నాళ్లు?

(ప్రతాప్)

**పరీక్ష అంటే విద్యార్థికి కేవలం ప్రశ్నపత్రం కాదు. అది ఎన్నో ఏళ్ల శ్రమకు పెట్టే కొలమానం. ఉద్యోగ పరీక్ష అంటే కేవలం ఒక పరీక్ష కాదు. కుటుంబం, భవిష్యత్తు, ఆత్మగౌరవం, ఆశలన్నింటినీ ముడిపెట్టుకున్న జీవన పోరాటం. అందుకే పోటీ పరీక్షల నిర్వహణలో చిన్నపాటి లోపం జరిగినా దాని ప్రభావం వేలాది జీవితాలపై పడుతుంది. ఇటీవల బిహార్‌లో పరీక్షా ప్రక్రియకు సంబంధించిన అంశాలపై విద్యార్థుల నిరసనలు ఈ వాస్తవాన్ని మరోసారి దేశం ముందుంచాయి.**

దేశంలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏటా కోట్లాది మంది యువత పోటీ పడుతున్నారు. పరిమితమైన ఖాళీలు.. విపరీతమైన పోటీ.. నెలల తరబడి పరీక్షల కోసం ఎదురుచూపులు.. ఫలితాల కోసం సంవత్సరాల నిరీక్షణ.. నియామక ప్రక్రియలో న్యాయపరమైన వివాదాలు.. ఇవన్నీ కలిసి యువతలో అసహనాన్ని పెంచుతున్నాయి. పరీక్ష తేదీ మారినా, ఫలితాలు ఆలస్యమైనా, ప్రశ్నపత్రంపై సందేహాలు తలెత్తినా, ఒక్కో అభ్యర్థి జీవితంలో నెలలు, కొన్నిసార్లు సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోతాయి.

ఇది ఒక్క బిహార్‌కే పరిమితమైన సమస్య కాదు. 2024లో నీట్-యూజీ ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలు, యూజీసీ-నెట్ పరీక్ష రద్దు, యూపీలో పోలీసు నియామక పరీక్ష రద్దు వంటి ఘటనలు దేశవ్యాప్తంగా పరీక్షల విశ్వసనీయతపై తీవ్ర చర్చకు దారితీశాయి. ఒక అధ్యయనం ప్రకారం, అంతకుముందు ఐదేళ్లలోనే 16 రాష్ట్రాల్లో కనీసం 48 పేపర్ లీక్ ఘటనలు నమోదయ్యాయి.

యూజీసీ-నెట్ రద్దు అనంతరం విద్యార్థి సంఘాలు దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాయి. ఢిల్లీలో విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటన కూడా చోటుచేసుకుంది. నీట్-నెట్ వ్యవహారంలో పారదర్శకత, బాధ్యతపై విద్యార్థులు లేవనెత్తిన ప్రశ్నలు రాజకీయ పార్టీలను దాటి దేశవ్యాప్త చర్చగా మారాయి.

ఇక్కడ సమస్య కేవలం పరీక్ష నిర్వహణలోనే లేదు. నమ్మకంలో ఏర్పడుతున్న చీలికే అసలు ప్రమాదం. పరీక్షా వ్యవస్థపై విశ్వాసం కోల్పోతే ప్రతిభకు విలువ లేదనే భావన యువతలో బలపడుతుంది. కష్టపడి చదివిన అభ్యర్థి, అక్రమ మార్గాల ద్వారా ముందుకు వెళ్లేవారితో తాను పోటీ పడుతున్నాననే అనుమానం పెంచుకుంటే అది వ్యక్తిగత నిరాశగా మిగలదు; వ్యవస్థపై అవిశ్వాసంగా మారుతుంది.

పేపర్ లీకేజీలు, పరీక్షల వాయిదాలు, ఫలితాల జాప్యం, నియామకాలలో ఆలస్యం వంటి సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు సరిపోవు. ప్రతి పరీక్షకు స్పష్టమైన కాలపట్టిక ఉండాలి. ప్రశ్నపత్రాల భద్రత, పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ, డిజిటల్ మానిటరింగ్, ఫలితాల ప్రకటన వంటి ప్రతి దశలో సాంకేతికతను సమర్థంగా వినియోగించాలి. తప్పిదం జరిగితే బాధ్యులను గుర్తించి వేగంగా చర్యలు తీసుకోవాలి. పేపర్ లీక్‌లను అరికట్టేందుకు 2024లో కేంద్రం తీసుకొచ్చిన కఠిన చట్టం కూడా అమలులో అంతే కఠినత చూపినప్పుడే ఫలితం ఉంటుంది.

అంతకంటే ముఖ్యంగా, నిరసిస్తున్న యువతను సమస్యగా చూడకూడదు; వారి ఆవేదనలోని సమస్యను చూడాలి. రోడ్డెక్కిన విద్యార్థి చేతిలో కేవలం ప్లకార్డు ఉండదు.. తన భవిష్యత్తుపై ప్రశ్న ఉంటుంది. ఆ ప్రశ్నకు లాఠీ సమాధానం కాదు; పారదర్శకమైన వ్యవస్థే సమాధానం.

దేశ జనాభాలో యువతే అతిపెద్ద శక్తి. వారి శక్తి నిర్మాణాత్మకంగా వినియోగించాలంటే వారికి నమ్మకమైన అవకాశాలు కల్పించాలి. పరీక్ష నుంచి ఫలితం వరకు.. ఫలితం నుంచి నియామకం వరకు ప్రతి అడుగు పారదర్శకంగా, కాలబద్ధంగా ఉండాలి. యువతకు ఉద్యోగం ఇవ్వడం మాత్రమే ప్రభుత్వ బాధ్యత కాదు; ఉద్యోగం కోసం వారు చేసే పోరాటానికి న్యాయం చేయడం కూడా బాధ్యతే.

యువత భవిష్యత్తు ప్రయోగశాల కాదు. వారి ఆశలతో చేసే ప్రతి ప్రయోగానికి ఒక సామాజిక మూల్యం ఉంటుంది. ఆ మూల్యం మరో తరం నిరాశగా మారకముందే పరీక్షా, నియామక వ్యవస్థల్లో సమూల సంస్కరణలు చేపట్టాలి. దేశ భవిష్యత్తును నిర్మించాల్సిన చేతులు.. తమ భవిష్యత్తు కోసం రోడ్లపై నిలబడాల్సిన పరిస్థితి రాకుండా చూడటమే నిజమైన యువత సాధికారత.

# శ్రావణ పౌర్ణమి-జంధ్యాల పౌర్ణమి-ప్రాధాన్యత

## పాటించవాల్సిన నియమాలు

ప్రత్యేక శీర్షిక



సృష్టిలో మానవ జీవన మనుగడలో నాలుగు వర్ణాలు ఉంటాయి బ్రాహ్మణ క్షత్రియ వైశ్య సూత్ర ఇందులో మూడు వర్ణాలు వారు మాత్రమే ఉపనయనం క్రతుని ఆచరిస్తారు ఈ క్రతువు సాధారణంగా బాల్య వయస్సు లో ఉన్నప్పుడు మాత్రమే జరుపుతారు. బ్రాహ్మణులు ప్రత్యేకంగా ఋగ్వేదంలో ఉన్నవారు ఉపాకర్మ చేస్తూ ఉంటారు. యజుర్వేదం వారు ఇతర వర్ణాల వారు అందరూ కూడా శ్రావణ పౌర్ణమి నాడు ధరించి ఉన్న యజ్ఞోపవేతాన్ని విసర్జించి నూతన యజ్ఞోపవేతాన్ని తిరిగి ధరిస్తారు. అలాగే సామవేదం వారు వినాయక చవితి నాడు ధరిస్తారు. ఇంకా ఇతర విధులు మాత్రం జంధ్యాల పౌర్ణమి రోజున మాత్రమే మార్చుకుంటారు. ఈ ఇగ్నోపవేత ధారణ ఎవరికైతే ఉపనయనం క్రతు జరుగుతుందో వారు మాత్రమే జంధ్యాన్ని ధరిస్తారు.

శ్రావణ పౌర్ణమిని రాఖీ పౌర్ణమి మరియు జంధ్యాల పౌర్ణమి అని మూడు విధాలుగా పిలుస్తారు. మానవ జీవన సంబంధాలలో అత్యంత పవిత్రమైన సంబంధం సోదర సోదరీమణుల సంబంధం. ఈ బంధానికి ప్రత్యేకంగా అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లు రాఖీ పండుగను శ్రావణ పౌర్ణమి రోజున అత్యంత వైభవంగా సంప్రదాయబద్ధంగా పవిత్రంగా జరుపుకుంటారు ఈ రాఖీ కట్టే సమయంలో తోబుట్టును దీవించి చక్కటి ఆశీర్వాదాన్ని అందించి మిఠాయిలు తినిపించి ఎంతో ఆనందదాయకంగా జరుపుకుంటారు. ఆనందంతో జరుపుకునే పండుగల లో ఇది ఒక ప్రత్యేక స్థానం లో ఉంది. బహుమతులు ప్రధానం కాకుండా దీవెనలు మాత్రమే ప్రధానంగా భావించదగిన పండుగ.

**యజ్ఞోపవేతాన్ని ఏ సందర్భాలలో విసర్జించాలి:-**

తల్లిదండ్రులు కాలం చేసినప్పుడు, పక్షిణి వచ్చిన సమయంలో, ఇంటి పేర్ల వారు మరణించిన సమయంలో, మైల సమయంలో పాతది విసర్జించి ద్విజులు నూతన యజ్ఞోపవేతాన్ని ధరించాలి. పై విషయాలన్నీ

"గర్గాచార్యులు వారు చెప్పిన గర్గసంహిత లో పొందు పరచి ఉన్నాయి. దీనితోపాటుగా ప్రతి ఏటా శ్రావణ పౌర్ణమి నాడు కూడా నూతన యజ్ఞోపవేత ధారణ చేయాలి. దీనితోపాటుగా తద్దినాలు శ్రాద్ధ కర్మలు ఆచరించినపుడు కూడా యజ్ఞోపవేతాన్ని మార్చుకోవాలి. ఎప్పుడైనా అనుకోని సందర్భాల్లో ఇగ్నోపవేతం తెగిపోతే కూడా మార్చుకోవాలి. పొరపాటున కూడా తెగిన దానిని మరలా ముడి వేసి ధరించకూడదు.

యజ్ఞోపవేతం మార్చే సమయాల్లో కొన్ని నియమాలు పాటించాలి వేకుజామునే స్నానాది కర్మలు ఆచరించి, ఏమీ ఆహారం తీసుకోకుండా మార్చుకోవాలి మంగళ శుక్ర వారాల్లో మార్చకూడదు.

తద్దిన, శార్ధ కర్మలు జరుగుతున్నప్పుడు పొరపాటుగా మధ్యలో యజ్ఞోపవేతము తెగిపోయినా పూజ పూర్తయిన తర్వాత మాత్రమే మార్చుకోవాలి.

మలినం పట్టిన యజ్ఞోపవేతాన్ని ధరించకూడదు.

**జంధ్యము - అంతరార్థము - అర్థము:-**

జంధ్యం అనగా సంస్కృతంలో యజ్ఞోపవేతము. యజ్ఞమునకు పనికి వచ్చేది. మానవ జీవితంలో మనము పంచ మహా యజ్ఞాలు చేస్తాము. అవి

1. దేవ యజ్ఞం
2. పితృ యజ్ఞం
3. ఋషి యజ్ఞం
4. భూత యజ్ఞం5. అతిథి యజ్ఞం

ఈ యజ్ఞములు ఆచరించుటకుయజ్ఞోపవేతం అవసరము.

**జంధ్యానికి ఎన్ని పోగులు అవసరము:-**

జంధ్యానికి మూడు దారాలు ఉండాలి. ఒక్కొక్క దారానికి తిరిగి మళ్లీ నవ (9) పోగులు ఉండాలి ఇలా మూడు దారాల పోగులు కలిపితే మొత్తంగా 27 పోగులు ఉంటాయి. 2o7=9 మళ్లీ ఇదే నవ సంఖ్య వచ్చింది. దీని అర్థం ఏమిటి అంటే పరమాత్మకు జీవాత్మకు మధ్య నవ(9) సంబంధాలు ఉంటాయి. అవి

1. పితాచః
2. రక్షకః
3. శేషి
4. భర్తచః
5. జ్ఞేయహః
6. రమాపతిహి
7. స్వామిహి
8. ఆత్మహః
9. భోక్తః

అనగా ఆయనే ఆ పరమాత్మయే అన్ని..తండ్రి రక్షకుడు, భర్త, స్వామీ, తెలుసుకోవలసిన విజ్ఞాన ఘని,అన్ని ఆయనే సరర్వాశితర్యామి కనుక ఈ తొమ్మిది సంబంధాలను తెలుపుటకు ఈ విధంగా అఖిల వేదముల యొక్క శాఖలను తెలుపుటకు అధ్యయనం చేయడానికి వేదశాఖలు అధ్యయనం చేసి అర్థాన్ని తెలుసుకోవడానికి వీటిని నిలుపుకొని ఆరాధించడానికి గురు శిష్యుల పరస్పరం నేర్చుకొనుటకు కూర్చుకొనుటకు ఉపయోగించే సంబంధాన్ని, యజ్ఞాలకు ఉపయోగించే దానిని యజ్ఞోపవేతం అని అంటారు. అందరూ దీనిని జన్యము అని అంటారు కానీ శాస్త్ర ప్రకారం ""దధ్వంచం"" అని అంటారు అంచ అంటే పూజ, దది అంటే పెరుగు పెరుగుతో పూజించేది పెరుగు అనగా అర్థం ఏమిటంటే రెండు వేరువేరుగా ఉన్న వాటిని కలిపితే పెరుగు ఏర్పడుతుంది. జీవాత్మ పరమాత్మ కలిస్తే మోక్షము రెండింటిని కలిపి ఒకదాని లో చూసేది పరమాత్మ స్వరూపము.స్వరూపాన్ని చూపి అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని అందించేదే ""దధ్యంచము"" అని అంటారు. క్రమేనా ఇది కాస్త దధ్యం, దధ్యాశీ, తర్వాత జంధ్యం అయ్యింది. క్రమేణ వాస్తవాక్షరాలు పోయి ఇలా రూపాంతరం చెందిన పదమే జంధ్యము.

""దధ్యంచం ధ్రియతేయేనా బ్రహ్మచారి సహుధ్యతే"".

--- స్కంధపురాణం

ఎవరు దధ్యంచాన్ని శాన్ని ధరిస్తారు వారే బ్రహ్మచారి.

ఈ విధంగా జంధ్యానికి ఉన్న పరమ పవిత్రమైన అర్థాన్ని తెలుసుకుని ఈ జంధ్యాల పౌర్ణమి రోజున నూతన యజ్ఞోపవీతాన్ని ధరిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరికీ గాయత్రి దేవి యొక్క కరుణ కలగాలని ఆశిస్తూ శ్రావణ పౌర్ణమి మరియు రాఖీ శుభాకాంక్షలు తో......

రచన
ఏ బాల సౌజన్యకుమారి
తెలుగు ఆచార్యులు,
ఆధ్యాత్మిక,విద్యావేత్త
,ప్రవచనాకర్త,
నంది అవార్డు గ్రహీత.





# సౌందర్యలహరి అంటే కేవలం సౌందర్యం కాదు ఒక శక్తి

## మూడవ శ్రావణ శుక్రవార శుభాకాంక్షలు

పత్యేక శీర్షిక..

**ఆది శంకరాచార్యులు వారు ప్రపంచానికి ఇచ్చిన గొప్ప అద్భుతమైన బహుమానం సౌందర్యలహరి. ఆయన తన స్వహస్తాలతో వ్రాసిన అద్భుత స్తోత్ర కావ్య నిధి. ఇది శక్తి స్వరూపిణి అయిన శ్రీ లలితా పరాభట్టారికా అమ్మవారిని స్తుతిస్తూ వ్రాసిన శ్లోకాలమాల. ఈ సౌందర్యలహరిలో రెండు విభాగములు ఉంటాయి మొదట గా ఆరంభ విభాగంలో 1 నుండి 41 శ్లోకాలు ఉంటాయి. ఈ నలభై ఒక్క శ్లోకాలను ఆనందలహరి విభాగం అంటారు. రెండవ విభాగంలో 42 నుంచి 100 శ్లోకాలు ఉంటాయి దీనిని సౌందర్యలహరి అని అంటారు.**




**ప్రథమ విభాగ శ్లోకాలు 1-41 విరచితము:-**

ప్రథమ విభాగంలో ఉన్న ఒకటి నుండి 41 శ్లోకాలు సాక్షాత్తు పరమశివుడు వ్రాశాడు అని ప్రతీతి. అందుకే వీటిలో ఎంతో ఆనందం శక్తి ఉన్నాయి. వీటిని మనం చదివితే మనలో మనోధైర్యం మెదడులో ఉన్న నరాల వ్యవస్థ ఉత్తేజము అవుతాయి. అద్వితీయమైన ఆనందాన్ని ఇస్తాయి. మంత్ర శాస్త్రం యంత్ర శాస్త్రం కుండలని యోగం గురించి వివరిస్తూ వ్రాసిన సమాహారం.

**ద్వితీయ విభాగ శ్లోకాలు 41 - 100 విరచితము:-**

ద్వితీయ విభాగంలో 41 నుంచి 100 శ్లోకాలు లో ఆదిశంకరుల వారు ఒక పెద్ద చిత్రదారుడిలా అమ్మవారిని " కేశాది పాదాంత వర్ణన" చేశారు.

**42 నుండి 48 వరకు శ్లోకాల వివరణ:-**

అమ్మవారి యొక్క కిరీటం నుండి నుదురు వరకు 42 -48 శ్లోకాలులో వర్ణన అత్యంత రమణీయంగా చేశారు. అమ్మవారి యొక్క కిరీటంలో చంద్రుడిని, అద్దంలా మెరిసే నుదురిని, నుదుటిపై ఉన్న కుంకుమ బొట్టును, సూర్యుడి ఉదయించిన రంగులో ఉన్నది అని అద్భుతమైన శక్తితో ఉంది అని వర్ణించారు. తెలివి, జ్ఞానం అన్నీ అమ్మవారి యొక్క తల భాగంలోనే ఉన్నాయి అని వలన జరిగింది.

**49 నుండి 62 శ్లోకాల వివరణ:-**

శ్రీ లలితా పరాభట్టారిక యొక్క నయనములు, నాసిక, ఓష్ణములు యొక్క వందనలో 49 నుండి 62 శ్లోకాలు వరకు రచన చేశారు సూర్యుడి యొక్క వేడి అగ్ని అమ్మవారి యొక్క కళల్లో ఉంది.చంద్రుడి యొక్క చల్లదనం అమ్మవారి యొక్క చూపు దృష్టిలో ఉంది, అని అమ్మవారు కళ్ళు మూస్తే చీకటి కళ్ళు తెరిస్తే వెలుగు ప్రపంచం అంతా అమ్మవారి యొక్క కంటి వెలుగు అని వర్ణన చేసి చెప్పారు.

ఆదిశంకరాచార్యుల వారు అమ్మవారి యొక్క నాసికా రంధ్రాలలో నుండి వచ్చిన వాయువు జగత్తు అంతటికి సువాసనను ఇస్తుందని అమ్మవారి యొక్క పెదాలపై ఉన్న చిరునవ్వు చూస్తే సృష్టి స్థితిలయ కారకుడైన పరమశివుడు పరవశించి పోతాడు, అని మైమరచిపోతాడని, పుష్పములు కూడా సిగ్గుపడతాయి అని ఎంతో భక్తి భావంతో రచన చేశారు.

అమ్మవారి యొక్క నోటి నుండి వచ్చిన పలుకులు అనగా మాటలు తేనెకన్నా తీయదనంతో ఉండి వీణానాదం కంటే మధురంగా ఉంటాయి అని అమోఘమైన సాహిత్యంతో వర్ణన చేస్తూ రచన చేశారు.

**63 నుండి 82 శ్లోకాల వివరణ:-**

శ్రీ లలితా దేవి అమ్మవారి యొక్క యొక్క మెడ చేతులు నడుము యొక్క వర్ణనను 63 నుండి 82 శ్లోకములలో విశేషంగా వర్ణించి వ్రాశారు. అమ్మవారి యొక్క మెడ భాగం సంకలలా ఉండి వేదాలు మెడ నుంచి జన్మించాయి అని తెలిపారు.అమ్మవారి యొక్క హస్తములలో ఉన్న పాశం,అంకుశం, విల్లు, బాణాలు మన కోరికలను అదుపు చేసే అస్త్రాలు అని వివరించారు. అమ్మవారి యొక్క నడుము భాగం చాలా సన్నగా ఉంది అని,యోగం చేసే వారి నడుము సన్నగా ఉంటుందని దీని అర్థంగా వివరించారు.

**83 నుండి 100 శ్లోకాల వివరణ:-**

శ్రీ లలితా పరాభట్టారిక అమ్మవారి యొక్క పాదాల వర్ణన 83 నుండి 100 శ్లోకములలో విశేషంగా జరిగింది. అమ్మవారి యొక్క అత్యంత విలువైన పాదపద్మములకు దేవతలు అందరూ నమస్కరిస్తారని, ఆ పాదాల కింద ఉండే పాద ధూళి ని అనగా దుమ్మును మన తలపై వేసుకుంటే మన ఈ జన్మలో గత జన్మలో చేసిన పాపాలన్నీ పటాపంచలు అయిపోతాయని అత్యంత శక్తి ప్రధానంగా ఉన్న పాదాల వర్ణన సౌందర్యంగా సాగింది.

**సౌందర్య లహరి - అంతరార్థము - భావము:-**

యావత్తు జగత్తులో అందం అంటే సౌందర్య లేపనాలు పూసుకోవడం కాదు ఎల్లప్పుడూ మనం చూసే దృష్టి మంచిగా ప్రేమతో ఉండాలని,ఎప్పుడూ ఎన్ని కష్టాలు వచ్చినా చిరునవ్వుతో ఉండాలని, ఇతరులకు సహాయాన్ని అందించే హస్తాలుగా ఉండాలని,ఎంత పెద్ద వారైనా అందరితో మర్యాదగా నడుచుకోవాలని జీవికి అసలైన సిసలైన మేటి అయిన సౌందర్యం ఇదే అని దీని యొక్క అంతర్భావన.

**సౌందర్యలహరి అందం నుండి ఆనందం వైపు ప్రయాణం చేస్తే దిక్సూచి:-**

సౌందర్యలహరి అనగా 100 శ్లోకాలు మాత్రమే కాదు ఇది ఒక శక్తి మన కళ్ళకు కనిపించే అమ్మవారి అందాన్ని కళ్ళకు కనిపించని అమ్మవారి శక్తిని కలిపి వ్రాసిన ఒక దివ్య దర్పణం.

పరమశివుడుకు సైతం శక్తిని ఇచ్చిన శ్లోకంతో మొదలవుతుంది......

" శివః శక్తయో యది భవతి శక్తిహి ప్రభావితుం
నచే దేవం దేవో నఖలు కుశల స్పందితుమపి "


వివరణ : దీని యొక్క విశేషాలు అంతరార్థం అమ్మ శివుడు నీ శక్తి తో కలిసి ఉంటేనే సృష్టి చేయగలడు. నీ శక్తి లేకపోతే కనీసం శివుడు కథల లేడు కూడా అని వర్ణన చేస్తూ వ్రాశారు.

సాహిత్య చరిత్రలో కొన్ని రచనలు చదవగానే మనసును తాకుతాయి మరికొన్ని జీవితాన్ని మార్చేస్తాయి సౌందర్యలహరి రెండవ కొవ్వకు చెందినది. దాదాపుగా 1200 సంవత్సరాల క్రితం కాశ్మీరులోని శారదా శక్తి పీఠంలో ఆదిశంకరాచార్యులు అమ్మవారి దర్శనంతో పులకించిపోయి రచించిన దివ్య కావ్యమే " సౌందర్యలహరి".

సౌందర్యం యొక్క అల (లహరి) సముద్రంలో అలలు ఎటువంటి విధంగా ఆగకుండా వస్తాయో అమ్మవారి యొక్క సౌందర్యం, కరుణా, శక్తి, నిరంతరం ప్రవహిస్తూనే ఉంటాయి. ఆ ప్రవాహంలో మునిగిపోతేనే మన అందరి జన్మ ధన్యం అవుతుంది. ఈ వంద శ్లోకాలులో ఉన్న ఈ సౌందర్య లహరి శక్తి ం అందం కలిసి ఉన్న రచన.

శక్తి అందము రెండు కలిపితే అదే అమ్మవారి యొక్క దివ్యమంగళ స్వరూపము రూపము.

రచన..
ఏ బాల సౌజన్యకుమారి,
తెలుగు ఆచార్యులు,
ఆధ్యాత్మిక, విద్యావేత్త,
ప్రవచనాకర్త,
నంది అవార్డు గ్రహీత



# జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి

**అనకాపల్లి జయ జయహే**

విజయనగరం జిల్లా పూసపాటి రేగ కు చెందిన విశాలాంధ్ర విలేకర్ గోవింద పై ఆగస్టు 19 జరిగిన హత్యాయత్నం ఖండిస్తూ నిందితుడు గుడివాడ కృష్ణను తక్షణమే అరెస్టు చేయాలని అనకాపల్లి ఏపీఓడబ్ల్యూజేఎఫ్ యూనియన్ నాయకులు సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు అనకాపల్లి జర్నలిస్టు సంఘాలు సిపిఐ ఆధ్వర్యంలో గురువారం స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి వెంకటేష్ మాట్లాడుతూ పూసపాటి రేగ లో జరిగిన భూ అక్రమాలపై వార్తలను ప్రచురించినందుకే స్థానిక నాయకుడు గుడివాడ కృష్ణ ద్రాక్ష పెట్టి జర్నలిస్టు గోవిందపై కర్రలతో దాడి చేశారని ఇది అమానుషమైన చర్యని ఆయన మండిపడ్డారు దానికి సంబంధించిన వీడియో ఫోటోలు ఆధారాలు ఉన్నప్పటికీ నిందితున్ని అరెస్ట్ చేయకపోవడంపై నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు ఇది మీడియా స్వేచ్ఛపై జరిగిన దాడి అని జర్నలిస్టులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వ వైఫల్యం చెందిందని వారు విమర్శించారు నిందితుడు గుడివాడ కృష్ణన్న వెంటనే అరెస్ట్ చేసి సంబంధిత రాజకీయ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని దాడి ఘటనపై నిష్పక్ష పాతంగా దర్యాప్తు జరిపి విలేకరి గోవిందుకు భద్రత కల్పించాలని గత పదివేలుగా




పెండింగ్లో ఉన్న జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీలను పునరుద్ధరించాలని జర్నలిస్టుల భద్రత ప్రత్యేక చట్టాలు రక్షణ చర్యలు చేపట్టాలని అంటూ నరసన్న కార్యక్రమం అనంతరం సిపిఐ నాయకులు జర్నలిస్టుల నాయకులు స్థానిక ఆర్డిఓ కార్యాలయానికి వెళ్లి ఆర్డీవో షేక్ ఆయేషాకు వినత పత్రం అందించడం జరిగింది విశాలాంధ్ర జిల్లా బ్యూరో బి కొండలరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సిహెచ్ శశి కుమార్ సీనియర్ జర్నలిస్టులు మోహన్ అజయ్ పోసర్ల రాజా బుద్ధ జగన్ గంటా శ్రీనివాసరావు మొల్లేటి గంగాధర్ బుదిరెడ్డి మధు షణ్ముఖ నాగేంద్ర కుమార్ పెంటకోట జగన్నాథ రావు పెద్దాడ నాయుడు కాండ్రేగుల సతీష్ విల్లూరు హరికృష్ణ శ్రీనివాసరావు పెంటకోట సురేష్ బి గోవిందరావు సురేష్ ఎడ్ల రామకృష్ణ రాజేష్ వానపల్లి రమణ సుబ్రహ్మణ్యం రేఖ శ్రీను సబ్బి కృష్ణ దేవిడ్ రమేష్ కోన లక్ష్మణ సిపిఐ నాయకులు వైఎస్ భద్రం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బాబ్జి పోతురాజు ముత్తుర్తి సూరిబాబు పప్పల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



## భోగలింగేశ్వర స్వామి దేవాలయంలో అభివృద్ధి పనుల శంకుస్థాపన

**అనకాపల్లి జయ జయహే**

స్థానిక గవరపాలెంలో వెలసి ఉన్న స్వయంభు భోగలింగేశ్వర స్వామి దేవాలయంలో గురువారం 13 లక్షల రూపాయలతో గ్రానైట్ పలకలతో ఫ్లోరింగ్ ఏర్పాటు చేయుటకు దాతలు ముందుకు రావడంతో పాలకవర్గ సభ్యులు కమిటీ చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ పాలకవర్గ సభ్యులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి మురళీకృష్ణ దేవాలయ అర్చకులు దేవాలయ ప్రాంగణంలో శంకుస్థాపన పూజ నిర్వహించి అనంతరం పాలకవర్గ సభ్యులు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అభివృద్ధి పనుల విషయంలో కూటమి నాయకులు సాహాయ సహకారాలు ముఖ్యంగా స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సూచించిన ప్రకారం మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా ఈ అభివృద్ధి పనులు చేస్తున్నట్టు చైర్మన్ సత్యనారాయణ తెలిపారు




## క్యాన్సర్ చికిత్సలో అత్యాధునిక జన్యు విశ్లేషణ

**యశోదలో అత్యాధునిక జన్యు చికిత్స...**

**రాజమహేంద్రవరం జయ జయహే ప్రతినిధి :**

క్యాన్సర్ చికిత్సలో జన్యు ఆధారిత వ్యక్తిగత వైద్యం కీలకంగా మారుతోందని క్యాన్సర్ వైద్య నిపుణుడు శిఖర్ కుమార్ తెలిపారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో యశోద ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకువచ్చిన నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్ (ఎన్‌జీఎస్) సదుపాయాల వివరాలను వెల్లడించారు.రోగి జన్యు నిర్మాణం, క్యాన్సర్ కణాల్లోని మార్పులను విశ్లేషించి, తగిన లక్షిత ఔషధాలు, ఇమ్యూనోథెరపీ వంటి చికిత్సలను ఎంపిక చేసుకోవచ్చన్నారు. దీనివల్ల చికిత్స మరింత కచ్చితంగా అందించడంతో పాటు దుష్ప్రభావాలను తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు.హైటెక్ సిటీలోని యశోద ఆసుపత్రి ప్రాంగణంలోనే జన్యు విశ్లేషణ కేంద్రం ఏర్పాటు చేయడంతో వేగంగా, తక్కువ ఖర్చుతో పరీక్షల నివేదికలు అందించే అవకాశం ఏర్పడిందన్నారు. ఊపిరితిత్తులు, రొమ్ము, జీర్ణాశయ తదితర క్యాన్సర్ల చికిత్సలో ఈ సాంకేతికత వైద్యులకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు.

సామాన్య ప్రజలకు ప్రపంచస్థాయి క్యాన్సర్ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ ఆంకాలజీ మార్కెటింగ్ మేనేజర్ సాయి వెంకట్ మద్దు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వి. సాయికిరణ్ పాల్గొన్నారు.




## ఎయిర్పోర్ట్ ఉద్యోగుల ఆందోళన

**విశాఖపట్నం (జయ జయహే )**

విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలగించిన ఉద్యోగులు గురువారం సాయంత్రం బీచ్ రోడ్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఏయూ కన్వెన్షన్ హాలు లో వివాహ కార్యక్రమానికి వస్తున్నారని తెలుసుకుని ఆయన్ను కలిసి వినతి పత్రం ఇచ్చేందుకు ప్రయత్నం చేశారు. పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపైనే నిరసన కార్యక్రమం చేపట్టారు.రోడ్డున పడ్డ తమ బతుకులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పెట్టుబడులు వస్తాయి ఉద్యోగలోస్తాయని ఊదరగొడుతున్న ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలు పీకేసారని వాపోతున్నారు.



## శంకర్ రెడ్డి నాయకత్వంలో టీడీపీకి విజయఢంకా

**సత్యవేడు,ఆగస్టు 27, జయ జయహే**

సత్యవేడు సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ శంకర్ రెడ్డిని గురువారం టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సత్కరించారు. తడ దిలీప్, సత్యవేటి సురేష్ ఆధ్వర్యంలో వరదయ్యపాలెం మండల నాయకులు, బత్తలవల్లం పంచాయతీ టీడీపీ నాయకులు శంకర్ రెడ్డి నివాసానికి వెళ్లి పూలమాలలు, శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ నియోజకవర్గ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి శంకర్ రెడ్డి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, మండల నాయకులు, కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకొచ్చి పార్టీ కేడర్‌ను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి నాయకులు, కార్యకర్తలకు భరోసా కల్పిస్తున్న శంకర్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వరదయ్యపాలెం మండలంలోని అన్ని పంచాయతీల్లో టీడీపీ విజయకేతనం ఎగురవేస్తామని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిన్నమరెడ్డి యుగంధర్ రెడ్డి, క్లస్టర్-2 ఇన్‌చార్జి నిర్మల్, క్లస్టర్-3 ఇన్‌చార్జి మల్లీ నాయుడు, బత్తలవల్లం పంచాయతీ టీడీపీ అధ్యక్షులు సత్యవేటి సుబ్బు, పంచాయతీ ఉపాధ్యక్షులు నాగరాజు, టీడీపీ-బీజేపీ కూటమి నాయకులు బిగువ నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు ఎస్. మురుగేష్, బాలకృష్ణ, కాతారి ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సాయిబాబాకు ప్రత్యేక పూజలు

**ఉభయకర్తలుగా కట్టా సాయి సంపూర్ణ విష్ణువర్ధన్ రెడ్డి, సాయి సుజన**

**350 మంది గ్రామస్తులకు అన్నదానం**

**జయ జయహే - ఓజిలి :**



మండల పరిధిలోని మానమాల సాయిబాబా మందిరంలో సాయినాథునికి గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటలకు కాగడా హారతి సాయినాథునికి హారతి నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటలకు సాయిబాబాకు పాలు, పన్నీరు, తేనె, పంచాంబృతాలతో అభిషేకాలు నిర్వహించి పూజలు చేశారు. ఆలయ పండితులు మందిర శాశ్వత నిర్మాణ కర్తలు కట్టా సాయి సంపూర్ణ విష్ణువర్ధన్ రెడ్డి, సాయి సుజనా రెడ్డి గోత్ర నామాలపై విశేషంగా పూజల నిర్వహించి హారతులు పట్టారు. అనంతరం బాబాను గజ మాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. మధ్యాహ్నం నాయుడుపేట మండలం మేనకూరు గ్రామానికి చెందిన కట్టా సాయి సంపూర్ణ విష్ణువర్ధన్ రెడ్డి, సాయి సుజనా రెడ్డి ఆధ్వర్యంలో 300 మందికి అన్నదానం చేశారు. సాయంత్రం ధూప్ హారతి నిర్వహించి పూజలు చేశారు. రాత్రి భక్తులంతా కలిసి భజన గీతాలు ఆలపించారు. భక్తులకు ఆలయ నిర్మాణ కర్తలు ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.



## బ్రహ్మోత్సవాల భద్రతపై వీవీఐపీ గెస్ట్ హౌస్ నిర్వాహకులతో సమీక్ష

**తిరుపతి,ఆగస్టు 27, జయ జయహే**

తిరుమల రాబోయే శ్రీవారి బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని తిరుమల పోలీసులు, టీటీడీ విజిలెన్స్ విభాగం సంయుక్తంగా వీవీఐపీ గెస్ట్ హౌస్ నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీ మురళీకృష్ణ, ఐపీఎస్., ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించారు.సమావేశంలో గెస్ట్ హౌస్‌లలో అతిథుల వివరాల నమోదు, అనుమతి లేని వ్యక్తుల ప్రవేశ నియంత్రణ, సిబ్బంది పూర్తి వివరాల సేకరణ, వారి నేరచరిత్ర పరిశీలన, వాహనాల పార్కింగ్ నిర్వహణ, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువుల గుర్తింపు తదితర భద్రతా అంశాలపై అధికారులు సమగ్రంగా చర్చించారు.

బ్రహ్మోత్సవాల సమయంలో పోలీసులు, విజిలెన్స్ అధికారులు జారీ చేసే భద్రతా సూచనలను గెస్ట్ హౌస్ నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించిన వెంటనే పోలీస్ లేదా విజిలెన్స్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. గెస్ట్ హౌస్‌ల వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాల పార్కింగ్‌ను క్రమబద్ధీకరించాలని సూచించారు.


శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు, వీఐపీ, వీవీఐపీ అతిథుల భద్రతకు ఎలాంటి ఆటంకం కలగకుండా పోలీసులు, టీటీడీ విజిలెన్స్ అధికారులు, గెస్ట్ హౌస్ నిర్వాహకులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అధికారులు కోరారు. బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్, విజిలెన్స్ విభాగాలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యం విద్యార్థి మృతి

**కొయ్యురు : (జయ జయహే ) న్యూస్ ఆగష్టు 28,**



అల్లూరి జిల్లా జీకేవీధి మండలం లో ఏకలవ్య పాఠశాల విద్యార్థి ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది విద్యార్థి కొయ్యూరు మండలం లో తాటిమానుపాలెం గ్రామానికి చెందిన దినేష్ గూడెం ఏకలవ్యలో 7వ తరగతి చదువుతున్నాడు. బుధవారం నుండి జ్వరం రావడంతో పాఠశాల వైద్య సిబ్బంది జీకేవీధి ఆస్పత్రికి తీసుకువెళ్లారు. గురువారం జ్వరం ఎక్కువ కావడం తో చింతపల్లి ఏరియా ఆస్పత్రికి తీసుకువెళ్లగా ఊపిరి అందక ఇబ్బంది పడినట్లు, చింతపల్లి ఆస్పత్రికి సిబ్బంది తెలిపారు అయితే ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రికి తీసుకు వెళ్లిన ఫలితం లేకుండా పోయింది అన్ని ప్రిన్సిపల్ రమణారావు విద్యార్థిని మృతి పట్ల ఆవేదన వ్యక్తం చేశారు..




## వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలకు శ్రీకారం

**రాజమహేంద్రవరం: జయ జయహే : ఆగస్టు 27 :**

ధవళేశ్వరం రథం వీధి లో వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలకు శ్రీకారం చుడుతూ రాయల్స్ ఆధ్వర్యంలో రాట ముహూర్తం కార్యక్రమం గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు.వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు, సంప్రదాయ కార్యక్రమాలతో రాట ముహూర్తాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమ ప్రాంగణం భక్తులతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలను ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా భక్తిప్రపత్తులతో, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల సమ్మేళనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో అన్నదానం, ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, చిన్నారుల పోటీలు తదితర కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు.రథం వీధి రాయల్స్ అధ్యక్షుడు యడ్ల వెంకటేష్ మాట్లాడుతూ, గణనాథుని అనుగ్రహంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గ్రామ ప్రజలందరూ ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు, రథం వీధి రాయల్స్ సభ్యులు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిచ్చాటూరు మండలంలో రీ సర్వే ప్రక్రియ

## కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**పిచ్చాటూరు,ఆగస్టు 27, జయ జయహే**



పిచ్చాటూరు భూముల రీ-సర్వే ప్రక్రియలో రైతుల భూములకు సంబంధించిన హక్కులు, సరిహద్దులు, విస్తీర్ణం తదితర వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం పిచ్చాటూరు మండలం కీళపూడి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగార్జునతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే పనుల పురోగతి, రైతులకు అందుతున్న సేవలు, సర్వే ప్రక్రియ తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కీళపూడి గ్రామానికి చెందిన రైతు హేమాద్రి పొలంలో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే అధికారులు చేపడుతున్న కొలతలు, భూమి వివరాల నమోదు, సంబంధిత రికార్డుల పరిశీలన తదితర ప్రక్రియలను పరిశీలించారు.అనంతరం రైతు హేమాద్రితో కలెక్టర్ మాట్లాడి సాగు చేస్తున్న భూమి, పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏటా ఎన్ని పంటలు సాగు చేస్తున్నారని, ఏ రకాల పంటలు పండిస్తున్నారని ప్రశ్నించారు. ఎకరాకు వరి దిగుబడి ఎన్ని బస్తాలు వస్తుంది, పంటలకు అవసరమైన నీరు సరిపడా అందుబాటులో ఉందా, సాగునీటి వసతులు ఎలా ఉన్నాయనే వివరాలను తెలుసుకున్నారు.

రీ-సర్వేలో భాగంగా అర్హులైన రైతులందరి వివరాలను సక్రమంగా నమోదు చేసి, ఇ-కేవైసీ ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారి సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేస్తూ పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సూచించారు.రీ-సర్వేలో ప్రతి దశను నిబంధనల ప్రకారం పూర్తి చేసి భూ రికార్డుల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతుల నుంచి సేకరించిన వివరాలను సంబంధిత రికార్డులతో సరిచూసుకోవాలని, రీ-సర్వే పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పిచ్చాటూరు తహసీల్దార్ వై. చంద్రబాబు నాయుడు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు, ఇతర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## 'అమ్మా సుబ్బాలమ్మా' ఆడియో ఆల్బమ్ ఆవిష్కరణ

**అమలాపురం ఆగష్టే 27: (జయ జయహే )**

ప్రముఖ కవి, రాష్ట్ర ప్రభుత్వ సాహిత్య పురస్కార గ్రహీత డాక్టర్ ఎస్.ఆర్.ఎస్ కొల్లూరి రచించిన 'అమ్మా సుబ్బాలమ్మా! తల్లీ సుబ్బాలమ్మా!' భక్తి

గీతాలను అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు క్యాంప్ ఆఫీసులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా భక్తి, దేశభక్తి కలిగి ఉండాలని, డాక్టర్ కొల్లూరి అమలాపురం గ్రామ దేవత అయిన శ్రీ సుబ్బాలమ్మ తల్లి మీద రాసిన ఈ గీతం భక్తి పారవస్యంతో, జానపద బాణీలో ఉందని అన్నారు. ఇప్పటికే కొల్లూరి శ్రీ సుబ్బాలమ్మ తల్లి, శ్రీ వాసవి మాత, అమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి, తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర స్వామి వైభవాన్ని కీర్తిస్తూ అనేక పాటలు రూపొందించి ప్రజల్లో భక్తి తత్వాన్ని పెంపొందింప చేయడానికి కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కొల్లూరిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి సాయి పుల్లయ్య నాయుడు, యర్రంశెట్టి మూర్తి, నిమ్మకాయల నాగేశ్వరరావు, అరిగెల బాబ్జి, అరిగెల చంద్రశేఖర్, ముత్యాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మారికవలస గురుకుల పాఠశాలను కొనసాగించాలి

**అరకులోయ: ఆగస్టు 27 జయ జయహే.**



మారికవలస గురుకులంలో ఉన్న విద్యార్థులను ఇతర ప్రాంతంలో తరలించడాన్ని తీవ్రంగా ఖండించిన ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి తామర్ల. సూర్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు పాంగి. సురేష్ కుమార్. విశాఖపట్నం మారికవలస గురుకులాల్లో చదువుతున్న 480మంది విద్యార్థులను పోలిసుల పహార మధ్య బస్సులో ఎక్కించి ఇతర ప్రాంతంలో తరలించడం అన్యాయం అన్నారు. మెరుగైన విద్య అందుతుందన్న ఆశతో తల్లిదండ్రులు తమ పిల్లలను ఇక్కడ చేర్పించారనీ, అయితే సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటు కోసం ఈ పాఠశాలను ఖాళీ చేయాలనీ ప్రభుత్వం నిర్ణయించడం తో తమ పిల్లల చదువులపై తీవ్ర అనిశ్చితి నెలకొందనీ తెలిపారు. గత కొద్దీ రోజులుగా తల్లి తండ్రులు, గిరిజన సంఘాలు ఆందోళన చేస్తుంటే కూటమి ప్రభుత్వానికి కనీసం భాద్యత లేదని విమర్శించారు. విద్యార్థులను మారికవలస గురుకులాలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.



## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ప్రథమ చికిత్స

**విశాఖపట్నం (జయ జయహే)**

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణలో భాగంగా అరణ్య క్యాంపింగ్ సెంటర్ నందు నిర్వహిస్తున ద్వితీయ సోపాన ట్రైనింగ్ లో విద్యార్థులు ప్రథమ చికిత్స మీద శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ ఫస్ట్ ఎయిడ్ ట్రైనర్ ఎం. డి. రహమతుల్లా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దాసరి వేణు గోపాల్, జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ డాక్టర్ మారుతి హరీష్ కుమార్, జాయింట్ సెక్రటరీ పి. కృష్ణ వేణీ, డి. సుభద్ర దేవి, ఎస్. వెంకటేశ్, కె. శ్రావణి, కరిమునిష, పి. రామ చంద్ర రెడ్డి, వై. నంద కుమారి, ఆర్. కృష్ణ వేణీ, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు



## అరకు వేలి పల్లెపల్లెలో బహుజన్ సమాజ్ పార్టీ కార్యక్రమం

**అరకులోయ: ఆగస్టు 27 జయ జయహే.**

అరకు వేలి గ్రామంలో బుధవారం పల్లె పల్లె లో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా బి ఎస్ పి పార్టీ అధ్యక్షులు శెట్టి లక్ష్మీనారాయణ. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ పోతురాజు ఈ సందర్భంగా స్టూడెంట్ బిఎస్ఎఫ్ వారికి భారత రాజ్యాంగం కొరకు రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ కొరకు బహుజన రాజ్యాధికారం కో ద్వారా భారత దేశం ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశంగా ముందుకు సాగుతుందని తెలిపారు. యువత గంజాయి మత్తు పదార్థం జోలికి పోవద్దని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు వ్యక్తులకు వెళ్లకుండా అందరూ ఏకమై అడ్డుకోవాలని తెలిపారు. ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ రంగ సంస్థలు ఇస్తే ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్ కోల్పోతామని తెలిపారు. భవిష్యత్తులో బి ఎస్ పి పార్టీ దేశంలో వస్తాది అని తెలిపారు.

# 96 ఏళ్ల వయసులో బ్రహ్మసూత్ర గ్రంథం అనువాదం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 27, జయ జయహే**

శ్రీకాళహస్తి సంస్కృతంలో ఉన్న బ్రహ్మసూత్ర తత్వ ప్రకాశిత గ్రంథాన్ని సామాన్యులకు సైతం సులభంగా అర్థమయ్యేలా సరళమైన తెలుగు భాషలోకి అనువదించిన శ్రీకాళహస్తి సుఖ బ్రహ్మ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ విద్యా స్వరూపానందగిరి స్వామి రచించిన గ్రంథాన్ని మఠాధిపతుల సమక్షంలో ఆవిష్కరించారు.శ్రీకాళహస్తిలో నిర్వహించిన గ్రంథావిష్కరణ కార్యక్రమానికి వశిష్టాశ్రమాధిపతులు శ్రీ స్వరూపానందగిరి స్వామి, చిన్మయ మిషన్ స్వామీజీ స్వస్వాత్మానందగిరి స్వామి, మైసూరు దత్తపీఠ విద్యాధికారి కుప్ప వెంకట కృష్ణమూర్తి, సుఖ బ్రహ్మ ఆశ్రమ స్వామి స్వాత్మానంద స్వామి, రామకృష్ణ ఆశ్రమ వ్యవస్థాపకులు గోపి తదితరులు హాజరయ్యారు.



ఈ సందర్భంగా మఠాధిపతులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక తత్వబోధనతో పాటు శాస్త్రీయ విద్యా అంశాలను మేళవించిన బ్రహ్మసూత్ర గ్రంథాన్ని సామాన్యులకు అర్థమయ్యేలా సరళమైన తెలుగులోకి అనువదించడం అభినందనీయమన్నారు. 96 ఏళ్ల వయసులో శ్రీ విద్యా స్వరూపానందగిరి స్వామి ఈ మహత్తర కార్యాన్ని చేపట్టడం అనితరసాధ్యమని కొనియాడారు. గ్రంథం ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. అనంతరం శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు స్వామీజీలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజేశ్వరరావు, గరికపాటి రమేష్‌బాబు, జనార్ధన్, రత్నం రెడ్డి తదితర స్థానికులు పాల్గొన్నారు.




## వెంకన్న హుండీ ఆదాయం 91వేలు

**చోడవరం ఆగస్టు 27 జయ జయహే**

చోడవరంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గల శ్రీ స్వామి వారి 2 హుండీలను గురువారం లెక్కించారు. కార్యనిర్వహణాధికారి టిఎన్ఎస్ శర్మ పర్యవేక్షణలో, ఆలయ ఈవో కేబి ఆశాకిరణమై ఆధ్వర్యంలోదేవస్థానం అర్చకులు గుంటూరు శాంతారామాచార్యులు, సహాయ అర్చకులు జి.యస్.వి.ఎల్.ఎన్. ఆచార్యులు, దేవస్థానం చైర్మన్ వింజమూరి గౌరీ శంకర్ శ్రీ హరి సేవా సభ్యులు, దేవస్థానం సిబ్బందిచే హుండీ లెక్కించారు. జూన్ 20 నుండి ఆగస్టు 27 వరకు 68 రోజులుకి రూ.91,801/- లు ఆదాయం వచ్చినట్లు గుర్తించారు.



## గణపతి నవరాత్రి పత్రిక ఆవిష్కరణ

**చోడవరం ఆగస్టు 27 జయ జయహే**

పిఎస్ పేట గ్రామంలో వేంచేసి వున్న శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం లో నిర్వహించనున్న 135వ గణపతి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా గురువారం నవరాత్రి ఆహ్వాన పత్రిక ఆవిష్కరించారు. సెప్టెంబర్ 14 నుంచి 23 వరకు జరిగే నవరాత్రి ఉత్సవాలలో భక్తులు అందరూ పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకోని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి కృప పొందాలని ఆలయ కమిటీ చైర్మన్ పుట్రేవు శ్యామ్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఇందిరా మృతికి బూడి సంతాపం

**మాడుగుల ఆగస్టు 2 7 జయ జయహే**

మాడుగుల మాజీ ఎంపీపీ మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వి రామధర్మజ సతీమణి ఇందిరా ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో గురువారం వారి స్వగృహం వద్ద సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఎంపీపీ టీవి రాజారాం, రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల అనురాధ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ధర్మజాను ఓదార్చుతూ ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బి శ్రీనివాసరావు, ఎస్ శ్రీనివాసరావు, ఎన్ నాగ శంకర్, ఎస్ సత్తిబాబు, ఎస్ జగ్గారావు, వై హేమంత్ తదితరులు పాల్గొన్నారు




## గ్రామాలలో పారిశుద్ధ్యన్ని మరింత మెరుగుపరచండి

**మాడుగుల ఆగస్టు 27 జయ జయహే**

గ్రామాలలో పారిశుద్ధ్యం మరింత పెరుగుపరిచేందుకు గ్రామపంచాయతీలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎండిఓ కే అప్పారావు ఆదేశించారు. గురువారం మాడుగుల మండలం సత్యవరం గ్రామంలో పారిశుధ్య కార్యక్రమం పరిశీలించిన ఆయన మాట్లాడుతూ గ్రామాలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా కాలువలు శుభ్రపరచాలని రోడ్డుకి ఇరువైపులా ఉన్న తుప్పులు, దొంగలు తొలగించాలని, కలుషిత నేటి సరఫరా జరగకుండా చూడాలని సూచించారు. దోమల మూలంగా మలేరియా వంటి వ వ్యాధులు వ్యాప్తి చెప్పే అవకాశం ఉందని కాబట్టి అలాంటి పరిస్థితులు ఎదురు కాకుండా చూడాలన్నారు

# ప్రభుత్వ విధానాలకు కళ్ళు గీత కార్మిక సంఘాల నిరసన

**అనకాపల్లి జయ జయహే**

ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం కమిటీ ఆధ్వర్యంలో గురువారం అనకాపల్లి మండలం కొప్పాక గ్రామం హైవే రోడ్ల గల ఎక్సైజ్ శాఖ ఆఫీసు వద్ద కళ్ళు గీత కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు ప్రభుత్వం నుండి కళ్ళు గీత వృత్తికి తగిన ప్రోత్సాహం లేక పోవటంతో ఈ వృత్తి క్రమక్రమంగా కనుమరుగు అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నదని కనక ప్రభుత్వాలు తమపై దయ చూపాలని ప్రజలు ఆరోగ్యాన్ని కుటుంబాలను సర్వనాశనం చేసే మద్యానికి ప్రజలు బానిసలు అవుతున్నారని ప్రభుత్వాలు కూడా అదే ఆదాయ వనరుగా భావిస్తున్నదని వాటినే ప్రోత్సహిస్తున్నదని ఏపీ కళ్ళు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిన నాగేశ్వరావు ఆవేదన వ్యక్తం చేశారు కల్లులో మనుషులు ఆరోగ్యానికి ఉపయోగపడే పోషకాలు ఔషధ గుణాలు విటమిన్లు ఉన్నాయని పరిశోధనలు లో నిరుపత మైనదని మరోపక్క తాటి చెట్లు ఈత చెట్లు ఎక్కడపడితే అక్కడ కోతకు గురవుతున్నాయని చెట్లను నరికి వేస్తున్నారని దీనివల్ల కల్లు పే ఆసక్తి తగ్గిపోతున్నదని దీన్ని ఆధారంగా చేసుకుని బ్రతుకుతున్న కల్లుగీత కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని మరొ ప్రక్క తెలంగాణ కేరళ తమిళనాడు కర్ణాటక ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వం అధ్యయనం చేసి అక్కడ ప్రభుత్వాలు వారికి ప్రోత్సాహాలు అందిస్తున్నాయి మన రాష్ట్రంలో కూడా అమలు జరిపి కళ్ళు వృత్తికి రక్షణ కల్పించవలసిందిగా మరింత ప్రోత్సాహం ప్రభుత్వాలు అందించాలని కల్లుగీత కార్మికుల కోరడం జరిగింది 1994 ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కళ్ళు మత్తు పానీయాలు జాబితా నుండి తొలగించి 0.1 శాతం కూడా మత్తు లేదని శాస్త్రీయంగా రుజువు చేసి కళ్ళు వృత్తిని ప్రోత్సహించారని నేటి కూటమి ప్రభుత్వం కూడా తల్లి వృత్తిని ప్రోత్సహిస్తూ కార్మికుల అన్ని విధాల ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు కల్లుగీత కార్మికులకు అనుకూలంగా అక్టోబర్లో కళ్ళు గీత సపరేట్ పాలసీ రూపొందించాలని, ఎగ్స్గేషియా పునరుద్ధరిస్తూ గతంలో మాదిరిగా చెట్లపైనుండి పడిపోయిన వారిని మూడు కేటగిరీలుగా చనిపోయిన వారు శాశ్వత వికలాంగులు తాత్కాలిక వికలాంగులుగా గుర్తించి ఎక్స్చేంజి డిపార్ట్మెంట్ ద్వారా కేసులు పరిష్కరించాలని ఆదరణ 3 పథకం ప్రవేశపెట్టి గీత కార్మికులకు బైకులు సేఫ్టీ మోకులు ఇవ్వాలని కుల కార్పొరేషన్ లో కాకుండా గీత కార్మికుల ఆర్థిక కార్పొరేట్ ను పునరుద్ధరించి తగిన బడ్జెట్ కేటాయించి కార్మికుల ఆదుకోవాలని నీర పరిశ్రమ ఏర్పాటు చేసే పంట కాలువ గట్లు మురుగు కాలువల గట్లు ప్రభుత్వం చెరువుగట్టు పై హైబ్రిడ్ తాటి, ఈత చెట్లను నాటి వాటిని ప్రోత్సహించాలని చనిపోయిన గీత కార్మికుల కుటుంబాలకు దహన సంస్కారాలకు 30 వేల ఆర్థిక సాయం చేయాలని మత్స్యకారులకు వేట నిషేధం సమయంలో ఇస్తున్న భృతి మాదిరిగానే గీత కార్మికులకు ఆరు నెలల వృద్ధి జరిగిన కాలంలో గీతన్న భరోసా నెలకు 20000 చొప్పున ఇవ్వాలని దశలవారీగా మద్యాన్ని అరికట్టి బెల్ట్ షాపులు రద్దుకు గ్రామ సచివాలయ సిబ్బందితో టి టి సి ఎస్ అధ్యక్షులతో గ్రామ కమిటీలు వేయాలని ఎన్నికల ముందు



చంద్రబాబు వాగ్దానం చేసినట్లుగా కళ్ళు గీత కార్మికుల సొసైటీలకు 20 శాతం మద్యం షాపులు కేటాయించాలని కొత్తగా సొసైటీల కోసం పెట్టుకున్న అప్లికేషన్ 50 రోజులలో శాంక్షన్ చేయాలని టి ఎఫ్ టి లైసెన్స్ కోసం అప్లై చేసిన 30 రోజుల శాంక్షన్ చేయాలని గుర్తింపు కార్డులు ఎక్స్చేంజ్ సూపర్డెంట్ ఆధర్యంలో మంజూరు చేయాలని తమ పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని మిగిలిన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని 2022 నుండి 2027 వరకు జీవో నెంబర్ 693 అంశాలు పూర్తిగా అమలు చేయాలని 2022వ సంవత్సరంలో వేరే జిల్లా నుండి విడదీసిన టిటిసిఎస్ సభ్యులు ఐడి కార్డులు వారి జిల్లాకు మార్పు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు ఎక్సైజ్ శాఖ వద్ద నిరసన తెలియజేయడం జరిగింది అక్కడ ఎక్సైజ్ శాఖ వద్ద వారు తెచ్చిన కళ్ళు పారబోయడం జరిగింది . అనంతరం కళ్ళు గీత కార్మికులు ఎక్సేంజ్ శాఖ అధికారులకు వినతి పత్రం అందించడం జరిగింది



## జేపీ అగ్రహారం రైతులకు యాజమాన్య హక్కులు కల్పించాలి

**చోడవరం ఆగస్టు 27 జయ జయహే**

చోడవరం నియోజకవర్గ పరిధిలోగల రోలుగుంట మండలం జేపీ అగ్రహారం గ్రామానికి చెందిన రైతుల భూ యాజమాన్య హక్కుల సమస్యను తక్షణమే పరిష్కరించి, అర్హులైన రైతులకు న్యాయబద్ధమైన హక్కులు కల్పించాలని చోడవరం జనసేన పార్టీ ఇంచార్జి పీవీఎస్ఎన్ రాజు అధికారులను కోరారు.జేపీ అగ్రహారం గ్రామంలో స్థానిక ప్రజలకు సంబంధించిన భూములపై యాజమాన్య హక్కులకు సంబంధించి దశాబ్దాలుగా వివాదాలు కొనసాగుతున్నాయని, ఈ సమస్య కారణంగా రైతులు అనేక సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. రైతులు సుదీర్ఘకాలంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్తున్నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు.రైతుల సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకున్న పీవీఎస్ఎన్ రాజు గురువారం రైతులతో కలిసి నర్సీపట్నం ఆర్డీఓను కలిశారు. ఈ సందర్భంగా రైతుల తరఫున వారి వద్ద ఉన్న భూములకు సంబంధించిన వివిధ ఆధారాలు, పత్రాలు యాజమాన్య హక్కులను నిర్ధారించే సంబంధిత రికార్డులను ఆర్డీఓకు అందజేశారు. రైతులు సమర్పించిన పత్రాలు, అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డులు, ఇతర సంబంధిత ఆధారాలను సమగ్రంగా పరిశీలించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు.కేవలం పత్రాల పరిశీలనకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను కూడా పరిశీలించి, రైతుల హక్కులకు భంగం కలగకుండా నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

## చెకుముకి సైన్సు సంబరాలు ప్రారంభం

**అచ్యుతాపురం, ఆగస్టు 27, జయ జయహే:**



అచ్యుతాపురం మండల కేంద్రం అచ్యుతాపురంలో గల కస్తూరిబా ఆశ్రమ పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాలను జనవిజ్ఞాన వేదిక ప్రతినిధి మారిశెట్టి వెంకట అప్పారావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సైన్సు పట్ల ఆసక్తి పెంచడంతోపాటు శాస్త్రీయ దృక్పథం పై అవగాహన కల్పించడం కోసం జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తుందన్నారు. పాఠశాల స్థాయి అనంతరం మండల స్థాయిలో సెప్టెంబర్ 11న మండల స్థాయిలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదివే 8, 9, 10 తరగతి విద్యార్థులకు సైన్స్ పై పోటీలు నిర్వహించడం జరుగుతుందని, మండల స్థాయిలో గెలుపొందిన వారికి సెప్టెంబర్ 27న జిల్లా స్థాయిలోనూ, నవంబరు ఒకటి రెండు మూడు తేదీల్లో రాష్ట్ర స్థాయిలోని చెకుముకి సైన్స్ పోటీలు నిర్వహించబడతాయని వెంకట అప్పారావు తెలిపారు.



## ఘనంగా రైజ్ క్యాంప్ ఆఫీస్‌కు భూమి పూజ

**శ్రీకాకుళం, ఆగస్టు 27, జయ జయహే :**

రైజ్ సంస్థల ఆధ్వర్యంలో నిర్మించనున్న రైజ్ క్యాంప్ ఆఫీస్ నిర్మాణానికి గురువారం కవిటి మండలం భైరిపురం గ్రామంలో భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రైజ్ సంస్థల అధినేత డాక్టర్ ప్రవీణ్ పుల్లట ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ పుల్లట మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్య, యువతకు నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయం, సామాజిక సేవ తదితర రంగాల్లో రైజ్ సంస్థల కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలనే లక్ష్యంతో క్యాంప్ ఆఫీస్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు."గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభను వెలికితీసి, విద్య, నైపుణ్యాలు, వ్యవసాయం, నాయకత్వ లక్షణాలతో యువతను తీర్చిదిద్దడమే రైజ్ సంస్థల ప్రధాన లక్ష్యమని, ఈ క్యాంప్ ఆఫీస్ భవిష్యత్ కార్యక్రమాలకు ఒక కేంద్రంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. భైరిపురం ప్రాంతంలో రైజ్ సంస్థల కార్యకలాపాలను మరింత విస్తరించడంతో పాటు, స్థానిక ప్రజలు, యువత మరియు విద్యార్థులకు ఉపయోగపడే పలు కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. భూమి పూజ కార్యక్రమంలో శ్రీకాకుళం జెడ్పి చైర్మన్ పిరియా విజయ, స్థానిక ఎమ్మెల్యే బెందాలం అశోక్, ఇచ్ఛాపురం వైసీపీ సమన్వయ కర్త శ్యామ్ ప్రసాద్ రెడ్డి, జనసేన సమన్వయ కర్త దాసరి రాజు, కవిటి ఎంపిపి ప్రతినిధి పద్మ ప్రకాశ్, మాజీ డీఎస్పీ శమల్ల ప్రసాద రావు, కూటమి నాయకులు, వైసీపీ స్థానిక నేతలు, కుటుంబ సభ్యులు, సన్నిహితులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానికులు మరియు రైజ్ సంస్థల శ్రేయోభిలాషులు పాల్గొని డా. ప్రవీణ్ పుల్లటకు శుభాకాంక్షలు తెలిపారు.




## వరి నాట్లు వేసే ముందు సూచనలు పాటించండి

**మాడుగుల ఆగస్టు 27 జయ జయహే**

పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గురువారం మాడుగుల మండలం కింతలి వల్లాపురం, జమ్మదేవిపేట గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నీ అనసూయ మాట్లాడుతూ ప్రస్తుతం వరి నాట్లు వేయు సమయం కాబట్టి వరి నాట్లు వేసేముందు ప్రధాన పొలంలో ఆఖరి దమ్ములో ఎకరానికి 50కేజీ ల డి ఏ పి వేయడం వలన మొక్క వేర్ల వృద్ధి కి, దృడం గా పెరగడానికి సహాయపడితుందని వివరించారు. అలాగేవరి నారు ప్రధాన పొలంలో నాటునపుడు నారు కొసలు తుంచి నాటడం వలన ప్రధాన పొలంలో ఆకుముడత పురుగు ఉధృతి తగ్గుతుందన్నారు.వరి నాట్లు వేసినప్పుడు ప్రతీ 2 మీటర్లకు 20 సెం. మీ. ల దూరం లో కాలిబాటలు తీయడం వలన పంటకు గాలి వెలుతురు అంది చీడ పీడల నుండి రక్షణ కలుగుతుందని వివరించారు.వరి నాట్లు వేసుకున్న ప్రతీ రైతు కూడా రైతు భరోసా కేంద్ర సిబ్బంది ద్వారా ఈ-పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమం లో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ వడ్డే రాజకుమార్ ,గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



## ధర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతు సంఘానికి సహాయం

**రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్న కర్రి సాయికృష్ణ**

**మునగపాక, ఆగస్టు 27, జయ జయహే:**

మునగపాక గ్రామంలోని ములబంద--గొడి రైతు సంఘం కమ్యూనిటీ హాల్ కు అవసరమైన కుర్చీలను తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, శ్రీ ధర్మ ఫౌండేషన్ చైర్మన్ కర్రి సాయికృష్ణ అందజేశారు. రైతు సంఘం కమ్యూనిటీ హాల్‌కు కుర్చీలు అందించిన సందర్భంగా ములబంద--గొడి కమిటీ సభ్యులు, రైతులు కర్రి సాయికృష్ణను ఘనంగా సన్మానించి, రైతుల అవసరాలను గుర్తించి సహకరించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి కష్టం వచ్చినా వారి వెంట నిలబడేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం శ్రీ ధర్మ ఫౌండేషన్ ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టిందని, భవిష్యత్తులో కూడా రైతులకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా కమ్యూనిటీ హాల్‌కు కుర్చీలు అందించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మునగపాక మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్, పాక్స్ చైర్మన్ విల్లూరి నర్సింగరావు, దాడి శివ, దాడి సూరిబాబు, దాడి శ్రీరామమూర్తి, పెంటకోట శ్రీరామమూర్తి, వేగి ప్రకాష్, సూరిశెట్టి దుర్గినాయుడు తదితరులతో పాటు ములబంద గొడి రైతు సంఘం కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



## టీడీపీ నాయకుల పర్యటన

**మునగపాక, ఆగస్టు 27, జయ జయహే:**

మండలంలో గవర్ల అనకాపల్లి గ్రామంలో మండల తెలుగుదేశం నాయకులు పర్యటించారు. మెయిన్ రోడ్డులో సీసీ డ్రైన్ ల్లో నుండి ప్రవహించాల్సిన కుళ్ళి నీరు రోడ్లమీద ప్రవహించడాన్ని తీవ్రంగా కండించారు. ఇక్కడ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా ఎమ్ఆర్ఓ ను వెయ్యడం, వాళ్ళు పని ఒత్తిడి లో పట్టించుకోక పోవడం, ఇంత పెద్ద పంచాయతీకి ఒక పర్మినెంట్ సెక్రటరీ ని నియమించకపోవడం, పరిపాలన వైఫల్యంగా పేర్కొన్నారు. ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని తోటాడ పంచాయతీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బీమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, స్థానిక తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



## నేడు తితిదే ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.**

**రక్షాబంధన్ బ్యానర్ ఆవిష్కరణ**

**కర్నూలు (జయ జయహే)**

శ్రావణ పూర్ణిమ సందర్భాన్ని పురస్కరించుకుని కర్నూలు నగరం, గోకులంలోని శ్రీగోదా రంగనాథ స్వామి దేవస్థానం నందు, నంద్యాల జిల్లా మిడుతూరు మండలం, సుంకేసుల గ్రామంలోని శ్రీ ఇష్టార్థ రామాలయం నందు రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన బ్యానర్ ను గోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్తా, మేనేజింగ్ ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, తుమ్మేపల్లి శ్రీనివాసరావు గోకులం బృందంతో కలిసి ఆవిష్కరించారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు గోకులంనందు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చిన్నావుల వేంకట రాజారెడ్డిచే ఉపన్యాసము మరియు కుంకుమార్చన కార్యక్రమం, సుంకేసుల గ్రామం నందు జూలకంటి మల్లికార్జున రావుచే రక్షాబంధన్ సందేశం ఉంటుందని ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ళ బాల సుధాకర్, పాలాది సుబ్రహ్మణ్యం, పాలాది వెంకట సుబ్రమణ్యం, భూమా కృష్ణ మోహన్, ఇటిక్యాల పుల్లయ్య, బైసాని సుబ్రహ్మణ్యం, మాజీ కార్పోరేటర్ లింగం రవికుమార్, లింగం కృష్ణయ్య, తల్లం సురేశ్, పడుచూరు ఇందుమతి, ఆర్వేటి స్వర్ణలత, హేమరుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

# మరణించి.... ముగ్గురికి పునర్జన్మనిచ్చి....!

**విశాఖపట్నం, ఆగస్టు 27, జయ జయహే**

తాను మరణించినా, తన అవయవాలతో మరికొందరిని బతికించవచ్చు అనే గొప్ప ఆలోచనకు పెందుర్తి ప్రాంతానికి చెందిన ఒక కుటుంబం నిదర్శనంగా నిలిచింది. విషాదంలోనూ ఎంతో ధైర్యంతో వారు తీసుకున్న నిర్ణయం వల్ల ముగ్గురు రోగులకు కొత్త జీవితం లభించింది.

**నడకకు వెళ్లి కుప్పకూలిన వృద్ధుడు**

పెందుర్తికి చెందిన కె.ఎస్. భాస్కరరావు (60) ఎప్పటిలాగే ఈ నెల 23న ఉదయం వాకింగ్ కు వెళ్లారు. అక్కడ అకస్మాత్తుగా కుప్పకూలి కిందపడిపోయారు. ఇది గమనించిన స్థానికులు వెంటనే ఆయన కుటుంబానికి, స్నేహితులకు సమాచారం ఇచ్చారు. స్నేహితులు హుటాహుటిన అంబులెన్సును పిలిపించి, నగరంలోని హెల్త్ సిటీలో ఉన్న అపోలో ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు అత్యవసర చికిత్స ప్రారంభించారు. మూడు రోజుల పాటు వెంటిలేటర్ పై ఉంచి ప్రాణాలు కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నించారు. కానీ ఆయన ఆరోగ్యంలో ఎలాంటి మెరుగుదల కనిపించలేదు. చివరకు బుధవారం సాయంత్రం వైద్యులు ఆయన మెదడు పూర్తిగా పనిచేయడం ఆగిపోయిందని, మెదడు మరణం సంభవించిందని ప్రకటించారు.

**కుటుంబ సభ్యుల మహోన్నత నిర్ణయం**

కన్నీరుమున్నీరవుతున్న ఆ సమయంలోనూ భాస్కరరావు కుటుంబ సభ్యులు ఎంతో నిబ్బరంగా ఆలోచించారు. మా వారు ఇక తిరిగి రారు, కనీసం ఆయన అవయవాలతో మరికొందరైనా బతుకుతారని భావించి అవయవదానానికి ముందుకు వచ్చారు. వెంటనే జీవన్ ధాన్ సంస్థ ప్రతినిధులకు సమాచారం ఇవ్వగా, వారు ఆసుపత్రికి చేరుకుని అవసరమైన అన్ని ప్రభుత్వ అనుమతులు, వైద్య పరీక్షలు పూర్తి చేశారు. అవయువదానానికి సంబంధించిన ధ్రువపత్రాన్ని కుటుంబానికి అందజేశారు. ఈ మొత్తం ప్రక్రియ విమ్స్ డైరెక్టర్ రాష్ట్ర జీవన్ ధాన్ సమన్వయకర్త డాక్టర్ మన్మధరావు ఆధ్వర్యంలో జరిగింది. నిబంధనల ప్రకారం సీనియారిటీ, అత్యవసరత ఆధారంగా అవయవాలను కేటాయించారు.



ఒక మూత్రపిండం మరియు కాలేయం - అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు

రెండవ మూత్రపిండం - విశాఖపట్నంలోని సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో ఉన్న రోగికి అందించడంతో ఈ అవయవాలతో ముగ్గురు ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం జరిగింది.

**గ్రామంలో అంత్యక్రియలు**

అవయవ సేకరణ అనంతరం గురువారం ఉదయం భాస్కరరావు భౌతికకాయాన్ని కుటుంబానికి అప్పగించారు. అనంతరం పెందుర్తి స్మశానవాటికలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల మధ్య అంత్యక్రియలు జరిగాయి.

భాస్కరరావు కుటుంబం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ముగ్గురికి కొత్త జీవితం వచ్చిందని, వారి త్యాగం మరువలేనిదని అపోలో ఆసుపత్రి వైద్యులు, జీవన్ ధాన్ ప్రతినిధులు కొనియాడారు. ఇలాంటి ఆదర్శవంతమైన నిర్ణయాలు సమాజంలో అవయవదానంపై అవగాహన పెంచుతాయని వారు పేర్కొన్నారు.

For a pure tomorrow.. జయహే

# శ్రావణ పౌర్ణమి: భారతీయ సంస్కృతికి సమగ్ర రూపం

(సి.హెచ్.ప్రతాప్)

**భారతదేశాన్ని అర్థం చేసుకోవాలంటే దాని భౌగోళిక వైవిధ్యాన్ని మాత్రమే కాదు, ఒకే పండుగను వివిధ ప్రాంతాలు తమ జీవన విధానం, విశ్వాసాలు, వృత్తులు, ప్రకృతి పరిసరాలకు అనుగుణంగా ఎలా ఆచరిస్తాయో కూడా చూడాలి. శ్రావణ పౌర్ణమి ఇందుకు అద్భుతమైన ఉదాహరణ. ఒకే తిథి.. ఒకే పౌర్ణమి.. కానీ దేశంలోని వివిధ ప్రాంతాల్లో దానికి భిన్నమైన పేర్లు, ఆచారాలు, ఆధ్యాత్మిక అర్థాలు. రక్షాబంధనం నుంచి నారళీ పౌర్ణిమ వరకు, ఝులన్ యాత్ర నుంచి సంస్కృత దినోత్సవం వరకు---ఈ పర్వదినం భారతీయ సంస్కృతిలోని భిన్న ప్రవాహాలను ఒకే వేదికపైకి తీసుకొస్తుంది.**



ఉత్తర, పశ్చిమ భారతదేశంలో శ్రావణ పౌర్ణమి అంటే ప్రధానంగా రక్షాబంధనం. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా సోదరి సోదరుడి మణికట్టుకు రక్షాసూత్రం కట్టి, అతని క్షేమాన్ని కోరుతుంది. సోదరుడు ఆమెకు అండగా నిలుస్తానని హామీ ఇస్తాడు. ఆధునిక సమాజంలో ఈ భావన మరింత విస్తరించింది. రక్షణ అంటే కేవలం శారీరక భద్రత కాదు; కష్టకాలంలో మానసిక బలం ఇవ్వడం, అవసరమైనప్పుడు తోడుగా నిలవడం, పరస్పర గౌరవాన్ని కాపాడుకోవడం కూడా రక్షణలో భాగమే. దూర ప్రాంతాల్లో నివసించే కుటుంబ సభ్యులను కూడా ఈ పండుగ భావోద్వేగంగా దగ్గర చేస్తుంది.

అరేబియా సముద్ర తీర ప్రాంతాలకు వెళితే ఇదే రోజు నారళీ పౌర్ణిమగా ప్రత్యేకత సంతరించుకుంటుంది. ముఖ్యంగా మహారాష్ట్ర, కొంకణ్ ప్రాంతాల్లో మత్స్యకారులు సముద్రానికి కొబ్బరికాయలు సమర్పించి, సముద్రదేవతను ప్రార్థిస్తారు. వర్షాకాలం తీవ్రత తగ్గి సముద్రంలోకి తిరిగి వెళ్లే సందర్భంతో ముడిపడిన ఈ ఆచారంలో జీవనోపాధిని అందించే సముద్రం పట్ల గౌరవం, కృతజ్ఞత వ్యక్తమవుతాయి. ప్రకృతిని జయించాల్సిన శక్తిగా కాకుండా, మన జీవనానికి భాగస్వామిగా చూడాలనే భావన ఈ సంప్రదాయంలో కనిపిస్తుంది. ఒక తీరప్రాంత సమాజం తన జీవన అనుభవాన్ని ఒక పౌర్ణమి పండుగగా మలచుకున్న తీరు ఇందులో స్పష్టమవుతుంది.

తూర్పు, ఉత్తర భారతదేశంలోని వైష్ణవ సంప్రదాయాల్లో శ్రావణ పౌర్ణమి ఝులన్ యాత్రతో అనుబంధం కలిగి ఉంటుంది. రాధాకృష్ణుల విగ్రహాలను అలంకరించి ఊయలలో ప్రతిష్ఠించి, భజనలు, కీర్తనలు, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. వర్షాకాలపు పచ్చదనం, చల్లని వాతావరణం, భక్తి సంగీతం కలిసి ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తాయి. ఇక్కడ పౌర్ణమి కుటుంబ బంధానికి మాత్రమే కాకుండా భక్తి, సంగీతం, సౌందర్యం, సామూహిక ఆధ్యాత్మిక అనుభూతికి వేదికగా మారుతుంది.

దక్షిణ భారత వేద సంప్రదాయాల్లో ఇదే పౌర్ణమి ఉపాకర్మకు ముఖ్యమైన సందర్భం. ముఖ్యంగా యజుర్వేద సంప్రదాయంలో శ్రావణ పౌర్ణమి రోజున యజ్ఞోపవీతాన్ని మార్చుకుని, ఋషులను స్మరించి, వేదాధ్యయనాన్ని పునఃప్రారంభించే ఆచారం ఉంది. ప్రాంతం, వేదశాఖను బట్టి ఉపాకర్మ నిర్వహించే తిథిలో కొంత వ్యత్యాసం ఉన్నప్పటికీ, దాని ప్రధాన భావం జ్ఞాన పరంపర పట్ల కృతజ్ఞత, అధ్యయన పునఃసంకల్పం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో దీనిని సాధారణంగా జంధ్యాల పౌర్ణమి అని కూడా పిలుస్తారు.

ఈ పౌర్ణమికి మరో విశిష్టమైన అనుబంధం సంస్కృత దినోత్సవం. భారతీయ జ్ఞాన సంపదకు ప్రధాన వాహికగా నిలిచిన సంస్కృత భాషను స్మరించుకునే రోజుగా దీనిని పాటిస్తారు. వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, తత్త్వశాస్త్రం, వ్యాకరణం, గణితం, ఖగోళశాస్త్రం వంటి అనేక రంగాల్లో సంస్కృతంలో వెలువడిన అపారమైన జ్ఞానాన్ని కొత్త తరాలకు పరిచయం చేయడం దీని లక్ష్యం. భాషను కేవలం గతానికి చెందినదిగా కాకుండా జ్ఞాన వారసత్వంగా చూడాలనే దృక్పథం ఇందులో ఉంది.

గుజరాత్‌లోని కొన్ని వైష్ణవ, శైవ సంప్రదాయాల్లో పవిత్రోపన వంటి ప్రత్యేక పూజలు కూడా ఈ కాలంలో జరుగుతాయి. కొన్ని ప్రాంతాల్లో పితృదేవతలను స్మరించి తర్పణాలు, దానధర్మాలు నిర్వహించే ఆచారాలు ఉన్నాయి. అంటే శ్రావణ పౌర్ణమి భారతదేశంలో ఒకే విధమైన పండుగ కాదు; ప్రాంతీయ జీవన అనుభవాలకు అనుగుణంగా రూపాంతరం చెందిన అనేక సంప్రదాయాల సమాహారం.

ఇదే భారతీయ సంస్కృతి ప్రత్యేకత. సముద్రతీరంలో జీవించే మత్స్యకారుడికి పౌర్ణమి సముద్రంతో ఉన్న బంధాన్ని గుర్తుచేస్తుంది. వైష్ణవ భక్తుడికి అది రాధాకృష్ణుల ప్రేమభక్తికి ప్రతీక. వేదాధ్యయన సంప్రదాయానికి అది జ్ఞాన పునఃప్రారంభం. భాషాభిమానులకు సంస్కృత జ్ఞాన వారసత్వాన్ని స్మరించే సందర్భం. కుటుంబానికి అది రాఖీ దారంతో బంధాన్ని బలోపేతం చేసే రోజు.

ఒకే చంద్రుడు.. ఒకే పౌర్ణమి.. కానీ అనుభవాలు ఎన్నో. ఈ వైవిధ్యమే భారతదేశాన్ని ప్రత్యేకంగా నిలబెడుతుంది. ఇక్కడ సంప్రదాయాలు ఒకదానిని మరొకటి తొలగించవు; తమ తమ ప్రాంతీయ స్వభావాన్ని నిలుపుకుంటూనే ఒక విస్తృత సాంస్కృతిక భావనలో కలిసిపోతాయి.

అందుకే శ్రావణ పౌర్ణమిని ఒక పండుగగా మాత్రమే చూడటం దాని విస్తృతిని తగ్గించడం అవుతుంది. ఇది భారతీయతకు కనిపించే ఒక సాంస్కృతిక పటం---బంధం నుంచి భక్తి వరకు, సముద్రం నుంచి శాస్త్రం వరకు, ప్రకృతి నుంచి జ్ఞానం వరకు మన సమాజాన్ని అనుసంధానించే పౌర్ణమి. భిన్నత్వంలో ఏకత్వం అనే భారతీయ భావనకు ఇంత సహజమైన, సజీవమైన ఉదాహరణ మరొకటి అరుదు.

## ఘనంగా ప్రారంభమైన ఎంవీఆర్ చారిటబుల్ ట్రస్ట్

అనకాపల్లి జయ జయహే

సామాజిక సేవ పరమావధిగా కష్టాలు ఉన్న ప్రతి ఒక్కరికి చేయూతను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అనకాపల్లి జిల్లాలోని అనకాపల్లి మండలం తుమ్మపాల గ్రామంలో గురువారం నూతనంగా ఎంవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఘనంగా అత్యంత వైభవంగా ప్రారంభం అయింది ప్రముఖ వ్యాపారవేత్త బిజెపి ముఖ్య నేత ముత్యాల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పూజా కార్యక్రమం చేసి ఈ సేవా సంస్థ కార్యకలాపాల అధికారికంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఆకస్మాత్తుగా ఆపదలో చిక్కుకున్న బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడమే ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం అని స్పష్టం చేశారు ఎవరికైనా ఏ చిన్న కష్టం వచ్చినా విద్య వైద్యం లేదా మరి ఏదైనా ఆపద ఎదురైనా సరే నిరభ్యంతరంగా ట్రస్ట్ వద్దకు వచ్చి సంప్రదించవచ్చని మా పరిధి మేరకు ప్రతి ఒక్కరికి కొండంత అండగా ఉంటామని ప్రజలకు అభిమానులకు ఆయన భరోసా ఇవ్వటం జరిగింది . ఈ ట్రస్ట్ కార్యకలాపాల సీఈఓ బలరాం సి పి ఆర్ ఓ బోస్ రాష్ట్రం మెంబర్ విష్ణువర్ధన్ సంవత్సరం కొనసాగుతాయని మీ సేవా కార్యక్రమానికి అనకాపల్లి ఇన్చార్జ్ గై పూరి రాజు ఎం వి ఆర్ యువసేన సభ్యులు స్థానిక నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలియజేయడం జరిగింది మానవత్వమే ప్రతిపాది కంగా సేవ రంగంలోకి అడుగుపెట్టిన చారిటబుల్ ట్రస్ట్ గ్రామస్తులు ప్రజాప్రతినిధులు హృదయపూర్వకంగా సంస్థ సభ్యులను అభినందించడం జరిగింది





## కళాంజాలి బృందంతో అవగాహన కార్యక్రమం

అనంతగిరి, ఆగస్టు 27జయ జయహే

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ, సమీద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కళాంజలి కళాబృందం పాకరావుపేట ఎస్సీ కాలనీ మరియు జెడ్. పి. హెచ్ స్కూల్ నందు ఇంటిన్సిఫైడ్ ఐక్ కాంపెయిన్ నిర్వహించడం జరిగింది. హెచ్.ఐ.వి టీబీ ఎస్ టి ఐ వంటి వ్యాధులు రాకుండ ముందస్తుగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమములో భాగంగా హెచ్.ఐ.వి ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి ఎయిడ్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ ,అలానే చెడు వ్యసనాలకు, డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు చెబుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమిద స్వచ్ఛంద సంస్థ సిబ్బంది ప్రోగ్రాం మేనేజర్ ఎల్ వరహాలు బాబు. అంగన్వాడి సిబ్బంది. ఆశ వర్కర్స్ గ్రామ పెద్దలు. హై స్కూల్ టీచర్స్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# కళల నిలయం... కళా భారతి....!

### ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు

విశాఖపట్నం, ఆగస్టు 27, జయ జయహే :

విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ కళాభారతి వార్షిక సంగీత నృత్య నాటక ఉత్సవాలలో ఆఖరి రోజయిన గురువారం ఒడిశా గవర్నర్ డాక్టర్. కంభంపాటి హరిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముందుగా ముఖ్యఅతిథి హరిబాబు , జితేంద్ర శర్మ, నేటి అవార్డు గ్రహీత డా. పద్మా సుబ్రహ్మణ్యం, అధ్యక్షులు మంతెన సత్యనారాయణ రాజు, కార్యదర్శి శ్రీరామదాస డాక్టర్ రాంబాబు తదితరులు జ్యోతి ప్రకాశనం చేసి శుభారంభం చేశారు. పురస్కార సభ కార్యక్రమంలో అధ్యక్షులు మంతెన సత్యనారాయణ రాజు స్వాగత ఉపన్యాసం చేస్తూ ఈ పురస్కార సభకి మన విశాఖ వాస్తవ్యులు ప్రస్తుత ఒడిస్సా గవర్నర్ డాక్టర్ హరిబాబు రావడం చాలా ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారికి ప్రేక్షక మహాశయులకి సాదర ఆహ్వానం పలికారు. తర్వాత కళాభారతి 40 సంవత్సరాల ప్రయాణాన్ని ఒక సంచికగా వేసి అతిథులు చేతుల మీద ఆవిష్కరింపజేశారు. కార్యదర్శి డాక్టర్ రాంబాబు మాటాడుతూ యిక్కడ సంగీతం నృత్యం కూడా నేర్పుతున్నారని, కేవలం రూ. 200 ఫీజుగా తీసుకుంటూ కొంతమంది ఉచితంగా కూడా చెబుతూన్నారని, ఇక్కడ నేర్చుకున్న విద్యార్థి విద్యార్థులు కొన్ని చోట్ల కార్యక్రమాలు కూడా ఇచ్చే స్థాయికి ఎదిగారని తెలిపారు. ఈరోజు ఇస్తున్న జాతీయ పురస్కారం 2001లో ప్రారంభించామని ఇప్పటివరకు 25 మందికి పురస్కారం ఇవ్వడం జరిగిందని, నేటి భరతనాట్య కళాకారుని డాక్టర్ పద్మా సుబ్రహ్మణ్యంకి ఇస్తున్నామని అన్నారు. ఏటా 250 నుంచి 275 కార్యక్రమాలు జరుగుతున్నాయని, అందులో త్యాగరాజ ఉత్సవాలు, హరికథ ఉత్సవాలు, నృత్యోత్సవాలతో పాటు, సాహిత్యానికి కూడా పెద్దపీట వేసి మూడు నెలలకు ఒకసారి కార్యక్రమం చేపడుతున్నమని, సంగీత కళాభారతి నాట్యవానికి నాట్య కళాభారతి నాటకం వాళ్లకి రంగస్థలం కళాభారతి హరికథ వారికి హరికథ కళాభారతి బిరుదులు కూడా ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని అన్నారు. గౌరవ అతిధి జితేంద్ర శర్మ మాట్లాడుతూ మన కలలు చాలా గొప్పవని వాటిని కాపాడుతూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కళాభారతి యాజమాన్యాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. ముఖ్య అతిథి ఒడిస్సా గవర్నర్ డాక్టర్ హరిబాబు మాట్లాడుతూ కళాభారతి స్థాపించినప్పటి నుంచి తనకు తెలుసన్నారు. శంకర్ శాస్త్రి సంకల్పాన్ని ఆచరణలో పెట్టి, కళావేదికను నిర్మించి కళాకారులకు అందజేయడమే కాకుండా విశాఖ కళలకు నిలయంగా మారడానికి ఈ కళాభారతి దోహద పడిందన్నారు. దీని నిర్మాణానికి వ్యవస్థాపక అధ్యక్షులు సి ఎస్ ఆర్ రాజు,



గోపాల్ శాస్త్రి, డివి సుబ్బారావు తదితరులు కృషి చాలా గొప్పదన్నారు. కళలను పోషించడం, కళాకారులను తయారు చేయడం, మన సంస్కృతిని కాపాడుతున్న అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గాన్ని కొనియాడారు. నిష్ణాతులైన కళాకారులని తీసుకువచ్చి వారిని ఉచిత రీతిన సత్కరించి, స్వర్ణకమలం, లక్ష రూపాయల నగదు, వస్త్రాలు ఇచ్చి సత్కరించడం చాలా గొప్ప సంస్కృతి అని కొనియాడారు. సత్కార సభలో డాక్టర్ పేరాల బాలమురళీకృష్ణ రాసిన ప్రశంసా పత్రం ఆయనే అత్యంత రమ్యంగా చదివి అందర్నీ ఆకట్టుకున్నారు. నేటి పురస్కార గ్రహీతను పూలమాలతో, తర్వాత ప్ర శంసా పత్రాన్ని గౌరవ అతిథి విజయేంద్ర శర్మ కు అందించారు. తర్వాత నూతన వస్త్రాలను డాక్టర్ ఇందిరా బహూకరించారు. అధ్యక్షులు కార్యదర్శి కలిపి దుస్థాలవతోను లక్ష రూపాయల నగదు బహుమతిని అందించారు. ముఖ్య అతిథికి రెండున్నర లక్షలు ఖరీదు చేసే స్వర్ణ కమలాన్ని వైభవ్ జ్యువెలర్స్ అధినేత్రి మల్లికా మనోజ్ అందజేయగా ఆ స్వర్ణకమలాన్ని ముఖ్య అతిథి పురస్కార గ్రహీత కు అందజేశారు.



## పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాల్లో ఉచిత వైద్య పరీక్షలు

విజయనగరం, ఆగస్టు 27, జయ జయహే

ఏపీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజైన గురువారం విజయనగరంలో బీపీ, షుగర్ వంటి వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. విజయనగరం జిల్లా చిరంజీవి యువత, విజయనగరం జిల్లా మెగా యూత్ ఫోర్స్, అంజనీపుత్ర చిరంజీవి ప్రజా సేవా సంఘం ఒ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో, రుద్ర హాస్పిటల్ వారి సౌజన్యంతో 42వ డివిజన్ కామాక్షి నగర్--అయ్యన్నపేట జంక్షన్ వద్ద ఉన్న మున్సిపల్ నడక మైదానంలో ప్రముఖ సామాజిక కార్యకర్త, విజయనగరం జిల్లా చిరంజీవి అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) ఈ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నడక సభ్యులు, స్థానికులు పాల్గొని బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకున్నారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, ముందస్తు ఆరోగ్య పరీక్షల ప్రాధాన్యతను తెలియజేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రాజకీయాలకు అతీతులు, ప్రముఖ సాహితీవేత్త, మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ డి.వి.జి. శంకరరావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అవసరమని, ముఖ్యంగా నడక మైదానాల్లో ఇటువంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలపై చైతన్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, నిర్వాహకులు, నడక సభ్యులు, జనసేన నాయకులు, జనసైనికులు, అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలకు జగన్ రెడ్డి వెన్నుపోటు..

- రూ.150 కోట్లు దారి మళ్లింపు.

- టీడీపీ గుంటూరు బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య

గుంటూరు, ఆగస్టు 27, జయ జయహే



బీసీలనే కాదు..వైసీపీ హయాంలో ఎస్సీ, ఎస్టీలను దగా చేసిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చిందని టీడీపీ గుంటూరు బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య ఆరోపించారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాటాడుతూ నా ఎస్సీ , నా ఎస్టీ అంటూనే వారికి వెన్నుపోటు పొడిచారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆ వర్గాల సంక్షేమానికి కూడా గత వైసీపీ ప్రభుత్వం తూట్లు పొడిచిందని తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయని వివరించారు. ఎస్సీ ఎస్టీ వర్గాల ఉపాధి కోసం కేటాయించిన నిధులను దారి మళ్లించి, ఆ వర్గాలను మోసం చేసినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయన్నారు.

ఎస్సీ, ఎస్టీ డ్వాక్రా మహిళల జీవనోపాధిని మెరుగుపరచడానికి ఉద్దేశించిన ఉన్నతి పథకానికి వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క రూపాయి కూడా వడ్డీ లేని రుణం కింద మంజూరు చేయలేదని, అంతకుముందు టీడీపీ హయాంలో (2014-19 మధ్య) ఈ పథకానికి ఏకంగా రూ.766.71 కోట్లు కేటాయించి దాదాపు 2.30 లక్షల మంది మహిళలకు అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక భరోసా కల్పించారని గుర్తు చేశారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఉన్నతి పథకం ఖాతాల్లో ఉన్న నిధుల్లోంచి రూ.150 కోట్లను అన్యవిధంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దారి మళ్లించారని,

2013 నుంచి ఇప్పటి వరకు ఈ పథకం కింద జరిగిన నిధుల వినియోగ తీరుపై కూటమి ప్రభుత్వం తాజాగా ఆరా తీయగా షాకింగ్ నిజాలు వెలుగుచూశాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకంలో రూ.7.6 కోట్లు దుర్వినియోగం కాగా, అందులో దాదాపు 90 శాతం వైసీపీ పాలనాకాలంలోనే జరగడం విశేషమన్నారు. ఈ అవకతవకలకు బాధ్యులైన 69 మంది క్షేత్రస్థాయి సిబ్బందిపై ఇప్పటికే క్రమశిక్షణా చర్యలు తీసుకుని, రూ.1.19 కోట్లను రికవరీ చేశారని, ఒకవైపు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం అంటూనే మరోవైపు ఆ వర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేయడం వైసీపీ వైఖరికి నిదర్శనమని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య విమర్శలు గుప్పించారు. మహిళలకు ఆర్థికంగా చేయూత కల్పించే పథకాలను సైతం రాజకీయ ప్రయోజనాలు, నిధుల మళ్లింపునకు ఉపయోగించుకోవడం ద్వారా జగన్ రెడ్డి బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వెన్ను విరిచారని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు.



## ముత్యాల హారం లాకెట్ వితరణ

శ్రీకాళహస్తి ,ఆగస్టు 27, జయ జయహే

శ్రీకాళహస్తి ఖమ్మం వాస్తవ్యులు పి. రామనామూర్తి కుటుంబ సభ్యులతో కలసి గురువారం శ్రీజ్ఞానప్రసూనాంబికా దేవి అమ్మవారికి ముత్యాల హారం లాకెట్‌తో సహా సమర్పించారు. ఈ ముత్యాల హారం విలువ ఒక లక్ష ఆరు వేల ఎనిమిది వందల మూడు రూపాయలు విలువతో విరాళంగా అందజేసినారు.ఆలయ అధికారులు, వేదపండితులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురు దక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితు లు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ పి. లోకేష్ బాబు, ఏఈఓ హేమమాలిని నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com